SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆల్విన్ రిఫ్రిజిరేటర్స్ రెడీస్టాక్‌లో దొరకును
ఆల్విన్స్ పెట్రోల్డు 6.25 cc రూ 1,500
ఆల్విన్స్ 4.4 cc. రూ 1,090
(పన్నులు అదనం.) సర్వీసు మా ప్రత్యేకత
డిస్ట్రిబ్యూటర్సు :
పద్మజా కమ్యూనియల్ కార్పొరేషన్
రాజగోపాలాచారి రోడ్ : విజయవాడ-2
బ్రాంచి ఆఫీసులు : గుంటూరు, వెల్లూరు, కాకినాడ.

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 103

టెక్స్‌మో మోటార్లు & పంపులు
Phone: 2347
Grams: Texmotor
TEXMO
ఒక సంవత్సరము గ్యారంటీ
టెక్స్‌మో ఇండస్ట్రీస్, పార్కు రోడ్, విజయవాడ-1

విజయవాడ, మంగళవారం 13-7-1965 3021 87 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు : 8 పైసలు

అంతర్జాతీయ సరిహద్దు నిర్ణయమే కచ్ వివాదంలో ప్రధానాంశం

పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో ప్రధానమంత్రి ప్రకటన

కచ్ ఒప్పందం తతిమ్మా భారత్, పాక్ వివాదాంశాలకు ఒరవడి కాబోదని శాస్త్రిహామీ

న్యూఢిల్లీ, జూలై 12 :

కచ్ ప్రాంతంపై భారత్, పాకిస్తాన్‌ల మధ్య వివాదంలోని ప్రధాన అంశం ఆ ప్రాంత అంతర్జాతీయ సరిహద్దును నిర్ణయించి, గుర్తించడమని నేడిక్కడ జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ వివాదపరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేసే ట్రిబ్యునల్‌కు నివేదించడానికి భారత దేశానికి మంచి బలమైన వాదం ఉన్నదని శ్రీ శాస్త్రి వివరించినట్లు తెలుస్తున్నది. బాడన ప్రాంతం అంతా కచ్‌లో భాగమేనని, కచ్‌ని పూర్తిగా 1947 లో గుజరాత్‌లో విలీనం చేశామని, ఈ ప్రాంతంలో కచ్ సింధు సరిహద్దే అంతర్జాతీయ సరిహద్దు అని ప్రధాని చెప్పినట్లు భావించబడుతోంది.

భారత్ పాకిస్తాన్ దేశాల మధ్య ఉన్న ఇతర వివాదాల పరిష్కారానికి కచ్ ఒప్పందంఒరవడి కాదని కూడా ప్రధానమంత్రి స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది.

కచ్ ఒప్పందంలోని వివిధ విషయాలను కార్యవర్గ సభ్యులకు ప్రధాని వివరించారు. ఈ ఒప్పందంలోని కొన్ని విషయాలపై సభ్యులు వెల్లడించిన ఆక్షేపణలకు సమాధానం చెందుకు శ్రీ శాస్త్రి ప్రయత్నించారు. భారత్ పాకిస్తాన్‌లకు మధ్య గల ఇతర వివాదాలలో కొన్నిటికి కచ్ ఒప్పందాన్ని ఒరవడిగా తీసుకొనేందుకు ప్రయత్నం జరుగవచ్చునని కొంతమంది సభ్యులు అనుమానం వెల్లడించారు. దీనితోపాటు వారు మరికొన్ని అనుమానాలను కూడా వ్యక్తం చేశారు.

పరిస్థితి పై ప్రధానమంత్రి స్థూలంగా చేసిన వివరణతో కార్యవర్గం ఏకీభవించిందనీ ప్రభుత్వం తీసుకొన్న చర్యను ఆమోదించిందనీ కార్యవర్గ సమావేశం అనంతరం పార్టీ ప్రతినిధి ఒకరు తెలిపారు.

కచ్ ఒప్పందంలోని వివరణల పై కార్యవర్గ సమావేశంలో కూలంకషమైన చర్చ జరిగినట్లు కూడా ఆయన చెప్పారు.

ఈ సమావేశం రెండు గంటల 15 నిమిషాలపాటు జరిగింది.

కామన్వెల్త్ ప్రధానుల సమావేశాన్ని గురించి, లేదా కెనడాపర్యటన, శ్రీ నాసర్‌తో సంప్రదింపులు గురించి కూడా ప్రధానమంత్రి కార్యవర్గ సమావేశంలో వివరించలేదు.

సమావేశానికి హాజరైన వారిలో విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్, రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్, పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా ప్రభృతులు ఉన్నారు.

ట్రిబ్యునల్‌ను గురించి, సురాయ్—డింగ్ ప్రాంతంలో గస్తీ జరిపే విషయంలో పాకీకు ఇచ్చిన మినహాయింపుల గురించి, బాడన కావాలన్న పాక్ కోర్కెను ఒప్పందం పత్రంలో చేర్చిన విషయాన్ని గురించి సభ్యులు వివరాలు కోరారు.

ఉభయ దేశాల నుంచి ఇద్దరు ప్రతినిధులు, ఒక అధ్యక్షుడు కాకుండా, ట్రిబ్యునల్‌లో ముగ్గురూ కూడా విదేశీయులే ఎందుకు ఉండాలి—అని సభ్యులు ప్రశ్నించారు.

భారత, పాకీయ చెరొక ప్రతినిధిని ఆ ట్రిబ్యునల్‌లో పుంచినట్లయితే, చేయవలసిన నిర్ణయమంతా ఒక అధ్యక్షుడిపైనే ఉంటుందనే భావం ఒకటుందని శ్రీ శాస్త్రి జవాబిచ్చారు.

ఈ ఒప్పందం మిగతా సమస్యలకు ఒరవడి అవుతుందన్న వాదనను ఆయన ఖండిస్తూ ప్రతీ తగాదా ఒక ప్రత్యేక విషయమని అన్నారు.

సురై—డింగీలో పాక్ గస్తీ చర్యలు జరిపే విషయంలో అంగీకరించిన విషయాన్ని ప్రస్తావించి, 1965 జనవరి మొదటి తేదీ నాడు కచ్ బాడబలో ఉండే పరిస్థితిని ఉంచాలన్న దానికి ఇది అనుగుణంగా ఉంటుని, అంతర్జాతీయ సరిహద్దు నిర్ణయానికి ఇది ఏ విధంగానూ అడ్డం రాదని శ్రీ శాస్త్రి అన్నారు.

1947లో కాని, 1960లో కాని ఈ సరిహద్దు విషయమై ఒప్పందమేమీ కుదర లేదు కనుక, ఈ విషయంలో తగాదా ఉన్నదనే అర్థం మిళితమై ఉన్నది. ఏది ఏమైనప్పటికీ, పాకిస్తాన్ వాదం చెల్లనేరదని, విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు.

కచ్‌పై ఒప్పందాన్ని ప్రధానమంత్రి వివరిస్తూ, భారత విధానాన్ని పదేపదే ప్రకటించడం జరిగిందనీ, యథాపూర్వస్థితి ఏర్పడే పక్షంలో పాకిస్తాన్‌తో చర్చలకు సంసిద్ధతను మరల తెలిపామనీ చెప్పారు.

శ్రీ శాస్త్రి ఇంకా ఇలా చెప్పినట్లు తెలుస్తోంది : "ఈ విధానానికి దేశప్రజలు అంగీకారం స్థూలంగానుంది. కంజర్‌కోట మన దేశ ప్రతిష్ఠనూ సంబంధించిన సమస్యవైంది. గత పార్లమెంట్ సమావేశం సమయంలో నన్ను కలిసిన్న ప్రతిపక్ష నాయకులు సైతం కంజర్‌కోట నుంచి పాకిస్తాన్ సైన్యాలు వైదొలుగుతాయా, లేదా అని అడిగారు. కంజర్‌కోటతోపాటు దురాక్రమణ నుంచి పూర్తిగా పాకిస్తాన్ వైదొలగునని ఏవిధమైన చర్చలూ భారత ప్రభుత్వం అంగీకరించదని నేను వారికి హామీ ఇచ్చాను.

"పాకిస్తాన్ ఖచ్చితమైన దురాక్రమణను జరిపేసింది. బాడబలో ప్రస్తుతం పాకిస్తాన్ లేదనేంతలో ఏ ప్రాంతమూ లేదు.

"ఉభయపక్షాల సైన్యాలూ ఉపసంహరించబడడం నిజమే. అయితే కాల్పులవిరమణ ప్రారంభమైన సందర్భంలో ఆ విధానాన్ని

(మిగిలా 3 వ పేజీలో)

భద్రాచలంవద్ద గోదావరినదిపై 13వరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ ప్రారంభోత్సవం జరుపుతున్న వంతెన (వ్యాసం 4వ పేజీలో చూడుడు)

రాష్ట్రంలో రెండవ అధికారభాషగా ఉర్దూ

శ్రద్ధగా పరిశీలించగలమని ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూలై 12 :

రాష్ట్రంలో ఉర్దూను రెండవ అధికార భాషగా చేయాలన్న ముస్లింల కోరికను ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించగలదని, ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి నేడిక్కడ చెప్పారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉర్దూను రెండవ అధికారభాషగా చేయాలన్న ఒక విధానం నెలకొల్పారని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. అధికారభాషాచట్టం చేసేటప్పుడు, ఉర్దూ విషయమై ముస్లింల కోరికను తగు విధంగా పరిశీలించగలమని ఆయన అన్నారు.

ఇస్లాం, తదితర మతాలు పవిత్రతను, సత్జీవనాన్ని ప్రబోధించినవని, ప్రపంచమంతా ఆ ప్రబోధాన్ని కట్టుదిట్టంగా పాటిస్తే, మానవాళి అభ్యున్నతి, ప్రపంచశాంతి పూర్తిగా స్థాపింపబడగలవని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రవక్త మహమ్మద్‌కు జోహార్లర్పిస్తూ, ఇస్లాంమతం ఎల్లప్పుడూ విశ్వ సౌభ్రాతృత్వాన్ని సహనాన్ని ప్రబోధించినదన్నారు.

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితిని గురించి ప్రస్తావిస్తూ, దురదృష్టవశాత్తు కొన్ని దేశాలు ప్రపంచశాంతి సాధకాలు కాని విదేశాంగ విధానాలను అవలంబిస్తున్నవనీ, అందువల్ల ప్రపంచంలో క్లిష్ట పరిస్థితులు ఏర్పడుతున్నవనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. పరిశుద్ధులైన జవహర్‌లాల్ నెహ్రూ, ఆయన వారసుడు శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి అనుసరిస్తున్న విదేశాంగ విధానాన్ని ఆయన ప్రస్తుతించారు. భారత విదేశాంగ విధానం లభించిన ప్రశంసలు పొందినదన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమూ, ప్రజలూ ఎల్లప్పుడూ మత సామరస్యాన్ని పాటిస్తూ పడతారనీ, అది చెప్పుకోవడ్డ విషయమనీ, శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ఇస్లాంమత ప్రవక్త మహమ్మద్ జన్మదినోత్సవ సందర్భంగా అఖిలభారత తాహిర్ మిల్లత్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి పై విషయాలు చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన మిల్లత్ అధ్యక్షులు శ్రీ ఖలీలుల్లాహుస్సేన్ తమ ప్రసంగంలో తెలుగుతోపాటు ఉర్దూనుకూడా అధికార భాషగా చేయమని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

ప్రొఫెసర్ అలమ్ ఖుందిమీరీ, మఖులానా లేయ్ మరికొందరు ప్రసంగించారు.

—:o:—

మాస్కో, జూలై 12 : పీట్‌కాంగ్‌ల అధ్యక్షుడైన దక్షిణ వియత్నాం జాతీయ విమోచనసంస్థ తీసిన "దక్షిణ వియత్నాం పోరాటం" అనే చలనచిత్రాన్ని మాస్కో చలనచిత్రోత్సవాలలో నిన్న ప్రదర్శించారు.

అమెరికాతో రష్యా లాలూచీ

ప్రపంచ శాంతి సభలో ఆల్బేనియా ప్రతినిధి ఆరోపణ

హెల్సింకి, జూలై 12 : ప్రపంచ అధిపత్యానికై అమెరికన్ సామ్రాజ్య వాదులకు అమ్ముడు పోయి, వారితో మమేకమైనన్నారని సోవియట్ నాయకులపై ఆల్బేనియా ప్రతినిధి వర్గ నాయకుడు ప్రపంచ శాంతి సంఘం సభలో తీవ్ర ఆరోపణలు చేశారు.

మహాసభ ఉపసంఘం విరాయుధీకరణ చర్చ సందర్భంలో ప్రసంగిస్తూ ఆల్బేనియా ప్రతినిధి నెష్టోరగుని ఇంకా అన్నారు:—అణ్వస్త్రాల వాడుం పూర్తిగా నిషేధించడం, భవుడు నిల్వలో అణ్వాయుధాలను నిర్మూలించడం అనే విరాయుధీకరణలో ప్రథమ కర్తవ్యం.

సోవియట్ నాయకులు ఈ అణ్వస్త్రాలను ఉద్దేశపూర్వకంగానే విస్మరించారు. అణ్వస్త్రవాడాన్ని నిరోధించడం వల్ల వాటిపై గుత్తాధిపత్యం ఏర్పడుతుంది. అమెరికా తమవద్దనున్న అణ్వస్త్రాల నిల్వల వల్ల క్రియాత్మక సత్యం సంపాదించే అవకాశం కలుగుతుంది.

అణ్వస్త్ర బలం లేని రాజ్యాలకు ఆ ఆయుధ బలం కల దేశాల రక్షణ హామీ గురించి ప్రస్తావిస్తూ తత్ఫలితంగా అమెరికా, రష్యాలకు మాత్రం అణ్వస్త్రాలుంటాయి. మిగిలిన రాజ్యాలన్నీ పూర్తిగా నిరాయుధులవుతాయి. ప్రపంచాధిపత్యంలో భాగస్వామ్యమే సోవియట్ నాయకుల ఆసలు లక్ష్యమని దీనివల్ల స్పష్టపడుతున్నది.

—:o:—

ఉగాండా ప్రధానితో చౌ చర్చలు

పెకింగ్, జూలై 12 : చైనా ప్రధాని చౌ—ఎన్‌లై నేడు ఉగాండా ప్రధాని డాక్టర్ మిల్టన్‌వోబోటేతో చర్చలు జరిపినట్లుగా సమాచారం సంస్థ తెలియజేసింది.

ఈ చర్చలలో ఉభయదేశాల విదేశాంగ మంత్రులుకూడా పాల్గొన్నారని ఆ సంస్థ తెలియపరచింది.

చైనాపై అమెరికా విమానాలు

పెకింగ్ ఆరోపణ :

పెకింగ్, జూలై 12: ఉత్తర వియత్నాంలో బాంబులు వేయడానికి నెరుతున్న నాలుగు అమెరికా సైనిక విమానాలు నిన్న తమ భూభాగంలోనికి చొచ్చుకొని వచ్చాయని చైనా ఆరోపించింది.

అమెరికా విమానాలు యూనాన్ రాష్ట్రంలోని హెూకోవ్ ప్రాంతంపైగా ఎగిరడం ప్రత్యక్షమైన కవ్వింపుచర్య అని నవచైనా వార్తాసంస్థ పేర్కొన్నది.

అమెరికా సామ్రాజ్యవాదులు దుస్సాహస చర్యలను ఎదుర్కొనడానికి, వారి దురాక్రమణకు స్వస్తిచెప్పడానికి చైనా పూర్తిగా సమాయత్తమైనదని చైనీస్ ఉన్నతాధికారి ఒకరు చెప్పినట్లు వార్తాసంస్థ తెలిపింది.

చైనా సైన్యం ఇప్పుడు యుద్ధానికి సర్వసన్నద్ధంగా వున్నదని కూడా ఆ అధికారి అన్నారు.

ఇరాంటి కవ్వింపుచర్యల ఫలితంగా సంభవించే తీవ్రపరిణామాలకు అమెరికా పూర్తి బాధ్యతను వహించవలసి వుంటుందని ఆయన హెచ్చరించారు.

వాషింగ్టన్ ఖండన

వాషింగ్టన్, జూలై 12 : నాలుగు అమెరికన్ సైనిక విమానాలు ఉత్తర వియత్నాంపై బాంబులు వేస్తున్న సందర్భంలో చైనా భూభాగంలోనికి చొచ్చుకొని వెళ్ళాయన్న చైనా ఆరోపణను అమెరికా రక్షణశాఖ ఖండించింది.

చైనా వార్తలు నిరాధారమని రక్షణశాఖ ప్రతినిధి అన్నారు.

మళ్లీ శిస్తు పెంచితే తీవ్ర ప్రతిఘటన

రంగా హెచ్చరిక: ధాన్యంధరలపై పరిమితులు అర్థరహితమని విమర్శ

నిడుబ్రోలు, జూలై 12: నెమ్మదులు కాక, భూమి శిస్తును ఎకరానికి రు 50 వరకు పెంచడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల తలపెట్టిన పథకాన్ని వ్యతిరేకించేందుకు రాష్ట్రంలోని రైతులు రాజకీయంగాను సంస్థల పరంగాను తమకు గల యావత్తు సాధనసంపత్తిని సమీకరించుకోవాలని భారతీ కిసాన్ సమేళనం అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా నేడు ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో విజ్ఞప్తి చేశారు.

"ప్రతిపక్షాలన్నీ సమైక్యంగా నిల్చి తీవ్రంగా ప్రతిఘటించినప్పటికీ, రాష్ట్ర వ్యాప్తంగా మూడువేల మందికి పైగా యువ కార్యకులు సత్యాగ్రహం చేసినప్పటికీ సరుకు చెయక ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రెండేళ్ల క్రితం భూమి శిస్తు పెంచింది. ఇప్పుడే మళ్లీ ఈ ప్రతిపాదన తీసుకురావటం అన్యాయమే కాక ప్రజాస్వామ్యానికివిరుద్ధం. అత్యంతావశ్యకమైన "అధికాహారోత్పత్తి" ఉద్యమానికి ప్రతిబంధకం. అదనపు భారం విధించడానికి తలపెట్టిన ఈ ప్రతిపాదన సమాజంలో అశాంతికి దారితీసి 1966 లో మమ్మరమైన సత్యాగ్రహోద్యమానికి కారణమవుతుందని ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాను", అని ఆయన వివరించారు.

వర్షాభావంవల్ల వ్యవసాయ కార్యకలాపాలు ప్రస్తుతానికి నిల్చి పోయినందుకు ఆందోళన వ్యక్తం చేస్తూ శ్రీ రంగా ఇలా అన్నారు: ఏడ్సం ఇంతవరకు పడక పోవటం వల్ల రాయలసీమలో విత్తనాలు చల్లటం, దెబ్బ జల్లాలలో వరినాట్లు వేయటం అసాధ్యం అయింది. దెబ్బ భూములకు ఈ కాలంలో మామూలుగా అవసరమయ్యే దానిలో సగం నీటిని కూడా కృష్ణ, గోదావరి నదుల కాలువలు సరఫరాచేయలేక పోతున్నాయి. అందువల్ల ముందు జాగ్రత్తకోసం ప్రభుత్వం పెక్కు చర్యలు తీసుకోవలసి ఉంది. రాయలసీమలో కరువు పనులు స్వల్ప వ్యవధిలో ప్రారంభించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగావాలి. దీనికి తోడు లసాయనిక ఎరువుల కొరత ఏర్పడటం అసాధారణమైన విషయం. కష్టిఎరువుల నైనా సరే కొనుక్కునేందుకు రైతులు మార్కెట్‌లోకి ఎగబడక తప్పటం లేదు. ధాన్యం ధరలపైన, రవాణాపైన అర్థరహితమైన పరిమితులను విధించటం వల్ల ధాన్యం కొనుగోలు చెయ్యడానికి గాని, సరఫరా అభివృద్ధి చేయడానికిగాని బియ్యం మిల్లు యజమానులు సుముఖంగా లేరు. ప్రస్తుత క్లిష్టపరిస్థితి దృష్ట్యా, పంటలను, లసాయనిక ఎరువుల పంపిణీ స్వయస్వాన్ను, బియ్యం మార్కెటింగ్ సరుపాయాలను పునఃపరిశీలించటం అవసరం.

—:o:—

అస్సాంలో వరద పరిస్థితి

బ్రహ్మపుత్ర నీటిమట్టం ఇంకా పెరుగుతున్నట్టు వెల్లడి

షిల్లాంగ్, జూలై 12 : బ్రహ్మపుత్రలో నీటిమట్టం, ఇంకా పెరుగుతూనే ఉన్నందువల్ల, ఎక్కువగా పల్లపు ప్రాంతాలన్నీ నీటిలో మునిగిపోతున్నాయి.

ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరవేయడానికి గత శనివారమునుండీ సైనిక బోట్లను ఉపయోగిస్తున్నారు. ఎదికి జిల్లాలోని గట్టున ఉన్న లీప్‌సాగర్‌జిల్లాలోని జోర్హాట్ సబ్—డివిజన్‌లో వరద ప్రమాదం ఉన్న ప్రాంతానికి ఇంకా ఎక్కువగా సైనిక బోట్లు వస్తున్నాయి.

కేంద్ర నీటిపారుదలశాఖ మంత్రి డాక్టర్ కె.ఎల్. రావు అస్సాంలోని పరిస్థితిని చూచేందుకు న్యూఢిల్లీనుంచి నిన్న బయలుదేరి వెళ్లారు. ఆయన విమానంలో అస్సాంలోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు.

నదులనుంచి అస్సాం కొండలు, లోయలలో భారీ వర్షాలు కురుస్తూనే ఉన్నాయి.

భారత్‌వైపు సరిహద్దు పొడుగునా

సేనల ఉపసంహరణ దాదాపు పూర్తయినట్లే

పాక్ దుష్ప్రచారాన్ని ఖండిస్తూ ఢిల్లీ అభిజ్ఞవర్గాల ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 12 :

కచ్ యుద్ధ విరమణ ఒప్పందాన్ని పురస్కరించుకుని, పాకిస్తానతోగల సరిహద్దు పొడవునా సేనలను ఉపసంహరించడంలో, భారత్ తాత్సారం చేస్తున్నదన్న పాక్ ఆరోపణను ఇక్కడి అభిజ్ఞ వర్గాలవారు నేడు త్రోసిపుచ్చారు

పాకిస్తానీ ఆరోపణ పూర్తిగా పొరబాటులనదని, సరిహద్దు అంతటనుంచి సేనల ఉపసంహరణను, జూలై ఒకటవ తేదీనే—అంటే యుద్ధవిరమణ అమలులోనికి వచ్చిన రోజునే— ఉత్తరువులు జారీ అయినవని, వారు చెప్పారు.

ఉపసంహరణ కార్యక్రమం దాదాపు పూర్తి అయినదని, సైనికులలో అధికభాగం తమ పూర్వస్థావరాలకు తిరిగి వచ్చివేశారని ఈ వర్గాలు తెలియజేశాయి.

సేనల ఉపసంహరణవల్ల భారత్—పాకిస్తాన్ సరిహద్దు పొడవునా ప్రస్తుతం నెలకొనివున్న ఉద్రిక్తత సడలడానికి తోడ్పడగలదని ఒప్పందంలో వ్యక్తమయిన ఆశాభావాన్ని భారతదేశం నెరవేర్చినదని అభిజ్ఞ వర్గాలవారు అన్నారు.

పాక్ ఆరోపణ వివరాలు

కరాచీ, జూలై 12 : పాకిస్తాన్‌తోగల సరిహద్దుల పొడవునావున్న సేనలను ఉపసంహరించడంలో భారతదేశం తాత్సారం చేస్తున్నదని 'పాకిస్తాన్ అసోసియేటెడ్ ప్రెస్' ఆరోపించింది. సరిహద్దు ఆవలినుంచి అధికారుల నుంచి వచ్చిన వార్తలను ఆ సంస్థ ఈ సందర్భంలో ఉదహరించింది.

కచ్‌లో యుద్ధవిరమణకై జూన్ 30 వ తేదీన ఒప్పందం కుదుర్చుకొన్న సమయంలో భారత్—పాకిస్తాన్ సరిహద్దు పొడవునా సేనలను ఉపసంహరించివేయడానికి ఢిల్లీ—కరాచీలు అంగీకరించాయని, అయితే భారత్ సైనికదళాలు, పాక్ సేనలవలేకాక, నెమ్మదిగా వెనుకకు వెడుతున్నట్లు వార్తలు వస్తున్నాయని ఆ సంస్థ తెలిపింది. భారత్, యుద్ధ విరమణ ఒప్పందం లక్ష్యాలను విస్మరించి, నామమాత్రంగా పాటిస్తున్నదని, వెనుకటి పంజాబ్‌రాష్ట్రం సరిహద్దులోను, తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోను ఈ ఉపసంహరణ ఏమాత్రం సంతృప్తికరంగా లేదని వార్తా సంస్థ పేర్కొన్నది.

మందకొడిగా జరుగుతున్న భారతసేనల ఉపసంహరణను గురించి పాకిస్తాన్ ప్రభుత్వం భారత ప్రభుత్వం దృష్టికి తీసుకొనివచ్చినట్లు తెలిసిందని, ఒప్పందాన్ని సక్రమంగా అమలు జరపడానికి ఢిల్లీ ఏమిచర్యలు తీసుకొనగలదో కరాచీ శ్రద్ధగా గమనిస్తున్నదని సంస్థ వివరించింది.

శుభారంభము
బృందావన భవన్
ఎయిర్ కండిషన్డ్ & రూఫ్‌గార్డెన్
వాన్ రెఫ్రిజిరేటెడ్ భోజనహోటల్ అందరికి వినుటలో ప్రారంభము
15-7-65 సాయంత్రం 6-00
గవర్నరుపేట బీసెంటురోడ్డు :
వెల్కిం కాఫీహౌస్ యెదుట విజయవాడ-2.

వియత్నాంలో శాంతిసాధనకై కామన్వెల్త్ కృషి కొనసాగింపు

—ప్రధాని శాస్త్రి వివరణ

న్యూఢిల్లీ, జూలై 12 : వియత్నాంలో శాంతిని సాధించేందుకు కామన్వెల్త్ ఏర్పాటు చేసిన శాంతి సంఘం ప్రస్తుతం పని చేయనప్పటికీ, తన కార్యక్రమాన్ని తాను నెరవేర్చడానికి ఆ సంఘం శాయశక్తులా కృషి చేస్తోందని ప్రధాని శ్రీ శాస్త్రి, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గానికి చెప్పినట్లు తెలుస్తోంది

వియత్నాం విషయంలో కామన్వెల్త్, ఘటనలు గురించి, అయన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గానికి వివరించారు.

కామన్వెల్త్ సమావేశంలో ప్రధానులు ఏకగ్రీవంగా వెలువిచ్చిన అభిప్రాయము శ్రీ స్వరణ్‌సింగ్ తెలియజేశారు. ఆ అంశాలు ఇవి :

(1) ఉత్తర వియత్నాంపై బాంబులు వేయడం ఆపాలి.

(2) ఇరా బాంబులు వేయడం నిలిపివేసిన తర్వాత కాల్పుల విరమణకార్యాచరణలు జరగాలి. ఈ సమావేశములో వియట్‌కాంగ్ పార్టీ అయిన నేషనల్ లిబరేషన్ ఫ్రంటు పాల్గొంటేయోగ్య ప్రదమాజనం ఉండబోదని భావించింది (కామన్వెల్త్ ప్రధానులు) అంగీకరించారు.

(3) కాల్పుల విరమణ జరిగిన తర్వాత రాజకీయ స్థాయిలో (జెనీవా సమావేశం లాంటి) సమావేశం జరగాలి.

(4) ఉత్తర, దక్షిణ వియత్నాంలనుండి విదేశ బలాన్నంతటనీ ఉపసంహరించాలి. ఆ తర్వాత వియత్నాం ప్రజలు తమకు ఇష్టమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలి.

శాంతిస్థాపనకోసం వియత్నాంలో బాంబులు వేయడం ఆపాలని, శాంతికోసం ఇరు

(మిగిలా 3 వ పేజీలో)

కృతజ్ఞత
మా చిత్రం 'తేనెమనసులు'
అఖండ విజయంతో శతదినోత్సవం
జరుపుకొన్న సందర్భంలో
ఈనెల 8 వ తేదీ తిరుపతి
ప్రతాప్ టాకీస్‌లోను,
11 వ తేదీ విజయవాడ
అలంకార్ థియేటర్‌లోను
జరిగిన శతదినోత్సవంలో
పాల్గొన్న గౌరవనీయులైన
పెద్దలకు, ప్రేక్షక మహాశయులకు,
నటీనటులకు, సాంకేతిక
బృందమునకు, చిత్రం
విజయవంతంగా ప్రదర్శించిన
ఎగ్జిబిటర్లకు మా
హృదయపూర్వక కృతజ్ఞతలు.
బాబూ మూవీస్
శ్రీ ఫిలింస్

మహారాజా అలకనారాయణ్ సొసైటీ ఆఫ్ ఆర్ట్స్ & సైన్స్ విజయనగరం.

వేలం నోటీసు

తూర్పు గోదావరి జిల్లాలో, కోటిపల్లి, పీర పల్లిసాలెం, చింతనలంక గ్రామములలోయున్న మహారాజా అలక నారాయణ సొసైటీ ఆర్ట్స్ అండ్ సైన్సు, విజయనగరం వారి ఈ దిగువ షెడ్యూలులో వివరింపబడిన వేంపాట లంకల నానాక్సు పెంపిలీజులు ఒక సంవత్సరము మొదలుకొని ఆరు సంవత్సరములు వరకు ఫసలీ 1375 నుండి, 1965 వ సంవత్సరము జూలై నెల 25 వ తేదీ నిన్న, ఆ తదుపరి తేదీలనున్ను ఉదయం 11 గంటలకు కోటిపల్లిలో పి. డబ్ల్యు. డి. ఇన్‌స్పెక్షను బంగళాలో బహిరంగంగా వేలంవేయబడును.

షెడ్యూలు: కోటిపల్లి లంకలు

1. పెరుగు లంక 2. పులుగుల్లంక 3. పేలపు లంక 4. పడమటి లంక 5. పెద్ద లంక, 6. తగాయిదాలంక 7. ముత్యాలమ్మలంక.

2. పీరపల్లిసాలెం గ్రూపు లంకలు

8. పి. పాయంటులంక 9. ఉత్తరపుబడుపు లంక 10. పడమటిలంక 11. గెడ్డలంక 12. బుల్లిబడుపులంక 13. చింతనలంకబడుపులంక.

వేలం షరతులున్ను, వేలంకుయున్ను ప్రతుల యొక్క వివరములున్ను, కోటిపల్లి లంకల రెవెన్యూ ఇన్‌స్పెక్టరు ఆఫీసు తోమున్ను, మహారాజా అలక నారాయణ సొసైటీ ఆర్ట్స్ అండ్ సైన్సు, విజయనగరం వారి ఆఫీసులోనున్ను తెలిసికొనవచ్చును.

(సం) డా॥ స్వామిజ్ఞానానంద
కార్యదర్శి, విజయనగరం. ఆనరరీ సెక్రటరీ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు ప్రాజెక్ట్స్ వింగ్

టెండరు నోటీసు నెం. TP/17/65

శ్రీశైలం ప్రాజెక్టువద్ద ఈ దిగువ కనపరచిన మిషనరీ సామానులను నష్టయిచేయుటకై, అవసరమైన వాని పూర్తి వివరములను జతపర్చి, సీలువేసిన టెండర్లు డ్యాష్టులో ఈ క్రింది సంతకముదారునికి, అందులు చేయగోరబడుచున్నవి.

1. 250' లోతు డ్రిల్లింగ్ చేయగల నోబర్డన్ డ్రిల్లు (Ove burden drill) 2" బిట్ bit) 1 నెం.
2. చేతితో పనిచేయు కంప్రెస్సర్ హెల్మెట్లు, 2 నెంబర్లు

పై టెండరులన్నియు 25-9-65 వ తేది మధ్యాహ్నం 2 గంటలవరకు అందుకొనబడి, టెండరు డాకుమెంటులో తెలిపిన తేదీ మధ్యాహ్నం 3 గంటలకు అప్పట్లో హాజరుగాగోరు టెండరర్లు లేక వారి ప్రతినిధులు ఎదుట తెరువబడును. టెండరు ఫారములు పెట్టు విలువ పేట్టుటాక్సులతోసహా రు. 5.10 (అయిదు రూపాయలు పది పైసలు.) టెండరు ఫారములు, షరతులు మరియు పూర్తి వివరములుగల స్పెసిఫికేషనులు, మరియు బయానా సొమ్ము వివరములు కావలసినవారు టెండరు ఫారము పెట్టు ఖరీదు చెల్లించి, పని దినములలో 26—7—65 తేదీ నుండి 16—8—65 తేదీలోగా ఏ పని దినములలోనైన ఈ క్రింది సంతకముదారు నుండి పొందవచ్చును. టెండరు డాకుమెంట్లు విలువ తిరుగు జమరాదు. దానిని బ్యాంకు డ్రాఫ్ట్ రూపంలో ఆంధ్రప్రదేశ్, కర్నూలు జిల్లా మార్కాపురంవందలి స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిమీద బ్యాంకు డ్రాఫ్ట్ రూపంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వర్క్ షాప్స్ అండ్ స్టోర్స్ డివిజన్, శ్రీశైలం ప్రాజెక్టు, శ్రీశైలం, కర్నూలుజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి పేరుమీద చెల్లింపవలెను. లేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనిప్రభుత్వ ట్రెజరీలు లేక సబ్ ట్రెజరీలయందు "P. W. Remittances-III-Other Remittances" అనే శీర్షికక్రింద ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, వర్క్‌షాపు అండ్ స్టోర్సు డివిజన్ వారిపేరుమీదుగట్టి, పొందిన బ్యాంకుడ్రాఫ్టు రసీదులనూ, దరఖాస్తులకు జతపర్చి పంపవలెను.

టెండరు డాకుమెంట్లకై పంపు దరఖాస్తులన్నింటికి, రు. 5—10 లకు చలానా లేక బ్యాంకు డ్రాఫ్ట్ జతపర్చి సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి. మెకానికల్ వర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు, రెడ్‌హిల్స్ హైదరాబాద్—4 వారికి పంపవలెను.

తేది 16—8—65 తరువాత టెండరు డాకుమెంట్లు విక్రయించుటకై దరఖాస్తులు అందుకొనబడవు. టెండరు ఖరీదు క్రిందపోస్టల్ ఆర్డర్లు, చెక్కులు మనియార్డర్లు స్థితిలోకూడా అంగీకరింపబడవు.

రెడ్‌హిల్స్, హైదరాబాద్—4 పోస్ట్ నెం: 34094.

సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి. మెకానికల్ వర్కిల్. శ్రీశైలము ప్రాజె.

పెంటపాడు గ్రామ పంచాయితీ - వేలం ప్రకటన

పశ్చిమ గోదావరిజిల్లా పెంటపాడు గ్రామపంచాయతీ తరఫున యీ దిగువ నుదహరించబడిన అయిటములు రెండున్ను ది. 20—7—1965 సం.రం తేదీ సాయంత్రం గం. 2—00 నుండి పదరు పంచాయతీ కార్యాలయములో పదరు పంచాయతీ కార్యనిర్వాహక ఉద్యోగిచేగాని వారిచే అధికారి మీయబడ్డ మరియొకరిచేగాని బహిరంగముగా వేలం వేయబడును. పదరు వేలంపాటలో పాల్గొనదలచువారు ముందుగా పదరు అయిటముల కెదురుగా తము చేయబడిన మొత్తము ధరావతుగా చెల్లించి పాటలోపాల్గొనవలెను. తదితర షరతులు వగైరాలు ఆఫీసు పనిచేయు వేళలలో పదరు పంచాయతీ కార్యాలయములో తెలుసుకోవచ్చును.

వ.నెం.	అయిటము పేరు	ధరావతు మొత్తం
1.	వుక్‌స్టాక్ టైప్‌మెషిన్(వోల్డ్).	రు. 20/—
2.	ఆర్. ఎస్. నెం. 88/1 లో యీ పంచాయతీచే శ్రీ పద్మజా మహిళామండలి వారికివ్వబడిన స్థలములోగల రెండు పాత మార్కెట్టు షెడ్డు నేలమట్టముచేసి పైనమ్మ లం.	రు. 50/—

లంకి భాస్కరరామమూర్తి,
కార్యనిర్వాహకోద్యోగి,

ఏజంట్లు కావలయును

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు మ్యాన్ టెండర్లు కావలెను.

ఊరు:	జిల్లా:
ఆల్లవరం	తూర్పుగోదావరి
కేశనకుర్రు	,,

మేనేజరు ఆంధ్రపత్రిక

దక్షిణ రైల్వే - వేలం నోటీసు

మద్రాసు కంట్రోలర్ ఆఫ్ స్టోర్సువారి ఉత్తర్వుల ప్రకారం 26—7—65 తేదీన ఉ. 9—30 గం.కు జనరల్ స్టోర్స్ డిపో, పెరంబూర్, మద్రాసువద్ద పనికిమాలిన 200/210 లిట్టర్ల ఉక్కు బారల్స్ 20/25 లిట్టర్ల ఉక్కుడ్రమ్ములు, ఫ్రైడ్ స్క్రాప్, ఎం.ఎస్.స్క్రాప్, గుడ్డముక్కలు, టైప్‌రైటర్లు, యాంగిల్స్, స్పేర్‌గర్డర్లు బెండర్‌బాడీలు, ఇంజిన్ అండర్ ఫ్రేములు మొదలగునవి, 4—8—65 తేదీ ఉ. 9—30 గం.కు జనరల్ స్టోర్స్ డిపో, హార్బర్‌వద్ద పనికిమాలిన వాగన్లు, కోచీలు, కరిగించిన తుపాకులు, వేస్ట్‌పేపర్, భారీబారల్స్, డ్రమ్ములు, మొదలగునవి, 6—8—65 ఉ. 10 గం.కు తుంగభద్రడామ్ సైడింగ్‌వద్ద పనికిమాలిన తుపాకులు తేదీ 7—8—65 తేదీ ఉ. 10—00 గం.కు హెడ్ క్వార్టర్స్ ఎగ్జామినర్స్ ఆఫీసు, గుంతకల్లు నకు సమీపమున పనికిమాలిన వాగన్లు వగైరా విక్రయింపబడును. పై వేలములు ఇండియా ప్రెసిడెంటుకుగాను, వారి అనుమతిపై జరుపబడుచున్నవి. కేటలాగులను వేలములు జరుపు చంద్రమణి & కంపెనీ, 117, ఆర్మీనియన్ వీధి, మద్రాసు—1 వారినుండి పొందవచ్చును.

భారత ప్రభుత్వము

ఆహారవ్యవసాయమంత్రిత్వశాఖ

టెండరు నోటీసు నెం. 24/10/65

Pur III 39.600 ఎం. టన్నుల ఎండు చిక్కుడు గింజలు సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు చీఫ్ డైరెక్టర్ ఆఫ్ పర్చేస్, మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ & అగ్రికల్చర్, డిపార్టుమెంట్ ఆఫ్ ఫుడ్, ఆర్మీ పర్చేస్ ఆర్గనైజేషన్, క్రిషిభవన్, న్యూఢిల్లీ—1 వారిచే 24—7—65 తేది సా. 3—00 గంటల వరకు దాఖలుచేయ కోరబడుచున్నవి. టెండరు ఫారము సెట్టు ఒకటికి రు. 7/- వంతున మనియార్డరుద్వారాగాని లేక లాంఛనముగా గాని చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములకు 10—7—65 తేదీగలఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడ కోరడమైనది.

DA-77 (82)/65

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సాంఘిక సంక్షేమ డైరెక్టర్ కార్యాలయము

నోటిఫికేషన్

షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు జాతులు, విముక్త జాతులు, నొమాడిక్, సెమినొమాడిక్ జాతులు, తక్కువ ఆదాయపుతరగతి విద్యార్థులకు 1965—66 సం.ము కేంద్రప్రభుత్వ స్కాలర్‌షిప్పులు.

ఇందుమూలముగా తెలియజేయడము: ఈ సంవత్సరము 1965—66కూడ షెడ్యూల్డుకులములు, షెడ్యూల్డుజాతులు, విముక్త జాతులు, నొమాడిక్, సెమినొమాడిక్‌జాతులు, తక్కువ ఆదాయపు తరగతి విద్యార్థులకు క్రిందటి సంవత్సరము మాదిరే, కేంద్రప్రభుత్వమువారు నిర్ణయించిన రూల్సు ప్రకారము కేంద్రప్రభుత్వ స్కాలర్‌షిప్పులు యివ్వబడును. అర్హికముగా వెనుకబడిన ఇతర తరగతుల విద్యార్థులు తక్కువ ఆదాయపు తరగతి విద్యార్థులని ఇప్పుడు పిలువబడుదురు.

(2) ఈ స్కాలర్ షిప్పులను సాంఘిక సంక్షేమ డైరెక్టరు మంజూరు చేయుదురు. దరఖాస్తు ఫారములను కళాశాలల ద్వారా సాంఘిక సంక్షేమ డైరెక్టరు కార్యాలయము, పోస్టుబాక్సు నెం. 163, ఇంటి నెం. 927, 'బైతుల్ అమన్', తిలక్‌రోడ్డు, హైదరాబాదునకు పంపవలయును.

(3) ప్రీమెట్రిక్ దరఖాస్తు ఫారములు మరియు రెన్యూయల్ దరఖాస్తు ఫారములు 31—7—65 వ తారీఖు లోపల సాంఘిక సంక్షేమ డైరెక్టరు కార్యాలయమునకు పంపవలెను. ఆ తరువాత వచ్చిన దరఖాస్తులు అంగీకరించబడవు.

(3) (బి) కాని జూలై నెలలో ఆలస్యముగానైనా, 31—7—65 వ తారీఖు తర్వాత గాని ప్రారంభించిన కోర్సులకు మాత్రము అట్టి కోర్సులు ప్రారంభించిన 15 రోజుల వరకు దరఖాస్తు ఫారములు అంగీకరించబడును.

(4) కళాశాలల నుండి దరఖాస్తు ఫారములను ఉచితముగ పొందవచ్చును. అన్ని కళాశాలలకు దరఖాస్తు ఫారములను పంపబడును. దరఖాస్తు ఫారములలోనే నిర్ణీతమైన స్కాలర్‌షిప్‌రేట్లు రూల్సుకూడ యివ్వబడినవి. ఈ సంవత్సరము రెన్యూయల్స్‌కు దరఖాస్తు ఫారములు ప్రత్యేకముగ నిర్ణయించబడినవి. ఈ వార్తను గమనించవలసినది.

(సం) బషీరుద్దీన్ అహమ్మద్,
For డైరెక్టరు, సాంఘిక సంక్షేమశాఖ.

కృతజ్ఞతలు

శ్రీమతి మరియు శ్రీ వి. సి. కేశవరావు ఎం. పి. వారు తమ కుమారుడు చి. చంద్రశేఖర్‌కు చి. సౌ. సీతారామమ్మకు 19—6—65 తేదీన జరిగిన కళ్యాణమును పురస్కరించుకొని స్వయముగా విచ్చేసిన మరియు శుభాకాంక్షలు పంపించిన బంధుమిత్రులకు ఇదే వ్యక్తిగతమైన కృతజ్ఞతలుగా తెలియజేయుచున్నారు.

కనపడుటలేదు



గాదంశెట్టి శ్రీనివాసులు, 25 సం. లు. 1—7—65 వ హావురాకు బయల్దేరినవాడిని ఇంతవరకు విశాఖపట్నం చేరకుండ ఉంటికి రాలేదు. నీకోసం అందరు బాధపడ్తున్నారు. వెంటనే రావలయును. జాడ తెలిసినవారు, గాదంశెట్టిబాలయ్య, ఒంగోలుకు తెలియపర్చేది.

ప్రకటన

గుంటూరుజిల్లా, తెనాలితాలూకా, దుగ్గిరాల గ్రామములో జోషీఖిమేశ్వర్‌దుల్లజీ అండ్ కంపెనీ దుగ్గిరాల ఫరము లో భాగస్తులైన 1. శివలాల్ గోవిందజీ 2. జోషీఖిమేశ్వర్‌దుల్లజీగార్లకు సర్వసంపూర్ణ స్వాధీనపరుచుకుంటుగల పనుపుమిల్లును, తదితర కట్టడములు భాగీనీవేశనస్తలముతోసహా ది 5-7-1965 వ తేదీన ఈ దిగువనమోదు చేయబడిన వలుగురకు విక్రయించుకొని వుంటిమి. పై ఫరమువారు వారి భాగాపున్నకములు దాఖలా యితరులకు యివ్వవలసిన బాకీలను మేము క్రయప్రతిపత్రమునుండి పూర్తిగా చెల్లించివుంటిమి. వారిపున్నకములో నమోదు చేయబడక యితరు కెవ్వరికైనను వారివలన సొమ్ము రావలసి వుండేయెడల ఆ విక్రయదారులైన పై ఫరములోని భాగస్తులను వెంట తీసుకొని తమకు రావలసిన బాకీలను సక్రమముగా ఈతేదీ లగాయతూ 30 ముప్పైరోజులలోగా బుజువుపర్చినయెడల మేము చెల్లించగలమనిన్నీ అట్లుకానిపక్షములో మేము మా విక్రయదారులకు యివ్వవలిన్నీ కురదలా క్రయప్రతిపత్రమును పూర్తిగా చెల్లించగలమనిన్నీ, దరిమిలా మాకు వారి లావాదేవీలతో యెలాంటి సంబంధ బాధ్యతలు లేవనిన్నీ మక్కువను సదరు బాకీలు బద్ధవర్చుకొనవనిన్నీ అందరకు యీ ప్రకటనద్వారా తెలియజేయడమైనది.

1. కొంగరవెంకటేశ్వరరావు, 2. కొంగరరాజగోపాలరావు, 3. కొంగరకృష్ణారావు, 4. నిమ్మగడ్డ రంగారావు.

బాపట్ల మునిసిపాలిటీ

బాపట్ల మునిసిపాలిటికి చెందిన 3565 సిమెంటు ఖాళీగోతములు ది. 20—7—65 సాయంత్రం 3 గంటలకు మునిసిపల్ ఆఫీసు వద్ద సెక్రటరీ వారిచేగాని లేక వారి అధికారము పొందినవారిచేగాని బహిరంగముగా వేలము వేయబడును.

పాటదారు రు. 50/-లు ధరావతు చెల్లించి పాటలో పాల్గొనవలెను. తక్కిన షరతులు ఆఫీసు పనిచేయు కాలములో ఖుద్దునగాని లిఖితపూర్వకముగా గాని తెలుసుకొనవచ్చును.

(సం) వి వి. రామారావు.
8—7—65, సెక్రటరీఅండ్ స్పెషల్‌ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్‌వర్క్స్ (ప్రాజెక్టు) డిపార్టుమెంటు

టెండరునోటీసు నెం. 6/65-66

ఈ క్రింద మదహరించిన పనికి మూపరింటెండింగ్ ఇంజనీరు, నాగార్జునసాగర్ కెనాల్స్ వర్కిల్, లింగంగుంట్ల, నర్సరావుపేట పోస్టు, గుంటూరుజిల్లా వారిచే సీలు వేసిన టెండర్లు 5—8—65 తేదీ సాయంత్రము వాలుగు గంటల వరకు కోరబడుచున్నవి. టెండర్లు అదేరోజున గం. 4—30 ని.లకు తెరువబడును.

1. పనిపేరు:— నాగార్జునసాగర్ కెనాల్సు వర్కిలు లింగంగుంట్ల, కాలనీలో (నర్సరావుపేటపోస్టు) 16 బ్లాకులు రిటైర్డ్ 'బి' టైప్ క్వార్టర్సు కట్టుట.
2. కంట్రాక్టుఫారము :— కె—2.
3. ధరావతుసొమ్ము:— రు. 3,000/—
4. పనిపూర్తిచేయవలసిన కాలము: 6 నెలలు
5. టెండరుడాక్యుమెంట్లఖరీదు: రు5-10
6. టెండరు షెడ్యూళ్ళకొరకు, దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేదీ:— 26—7—'65.

టెండరు షెడ్యూళ్ళు వలయువారు పైన తెలిపిన వాటి ఖరీదును "Pay and Accounts Officer, Nagarjuna sagar Project, Lingamguntla వారి పేరున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లోగాని చెల్లించి పొందిన డిమాండు డ్రాఫ్టును సూపరింటెండింగు ఇంజనీరు, లింగంగుంట్ల వర్కిలు వారి ఆఫీసులో తమ అప్లికేషనుతోపాటు జతపరచి 28—7—65 తరువాత టెండరు షెడ్యూళ్ళు పొందవచ్చును. టెండరు షెడ్యూళ్ళు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు.

(సం) ఎ వి రాఘవరాజు,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
నాగార్జునసాగర్ కెనాల్స్ వర్కిల్,
లింగంగుంట్ల, నర్సరావుపేట పోస్టు.

ఇటీవల వింబుల్డన్ లాన్ టెన్నిస్ టోర్నమెంట్ ఛాంపియన్‌షిప్ గెలుచుకొన్న మార్గరెట్ స్మిత్ (ఆస్ట్రేలియా) —యు. పి. ఐ.)

క్రీడారంగం:

నవంబర్ నుంచి దక్షిణ మండలం రంజీట్రోఫీ క్రికెట్ పోటీలు ప్రారంభం

మద్రాసు, జూలై 12— రంజీ ట్రోఫీ క్రికెట్ దక్షిణ మండల సంఘం నిన్న ఇక్కడ సమావేశమై 1965—66 సంవత్సరం 'డ్రా'కు తుదిరూపు మిచ్చింది.

శ్రీ ఘులాం అహ్మద్ (హైదరాబాద్) శ్రీ పి. ఎస్. సుబ్బయ్యపిళ్లై (ఆంధ్ర) శ్రీ ఎ. శ్రీరామన్ (మద్రాసు, కేరళ)లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

డ్రా వివరాలు: 1965 నవంబర్ 26, 27, 28 తేదీలలో ఆంధ్ర, హైదరాబాద్ జట్టులమధ్య హైదరాబాద్‌లోను, నవంబర్ 27,28,29 తేదీలలో కేరళ, మైసూరు జట్టుల మధ్య బెంగుళూరులోను, డిసెంబర్ 4, 5, 6 తేదీలలో మద్రాసు, కేరళల మధ్య మద్రాసులోను, డిసెంబర్ 10, 11, 12 తేదీలలో మద్రాసు, ఆంధ్రల మధ్య విశాఖపట్నంలోను, డిసెంబర్ 11, 12 13 తేదీలలో హైదరాబాద్, మైసూరు జట్టుల మధ్య హైదరాబాద్‌లోను పోటీ వుంటుంది.

డిసెంబర్ 18, 19, 20 తేదీలలో ఆంధ్ర,మైసూరుల మధ్య అనంతపురంలోను, 1966 జనవరి 2,3,4 తేదీలలో మద్రాసు హైదరాబాద్‌ల మధ్య మద్రాసులోను, జనవరి 2,3,4తేదీలలోకేరళ,ఆంధ్రలమధ్యఎర్నాకులంలోను. జనవరి 8, 9, 10 తేదీలలో కేరళ, హైదరాబాద్‌ల మధ్య ఎర్నాకులంలోను, జనవరి 9, 10, 11 తేదీలలో మద్రాసు, మైసూరు జట్టుల మధ్య బెంగుళూరులోను పోటీ జరుగుతుంది.

జూలై 13 న క్రీడా మండలి సమావేశం

న్యూఢిల్లీ, జూలై 12 : అఖిల భారత క్రీడా మండలి జూలై 13 వ తేదీన ఇక్కడ

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు
ఉ॥ 7; మ॥ 1.50: సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు: ఉ॥8: మ॥ 1 30 సా॥ 6; రా॥ 9]

బుధవారం, జూలై 14

హైదరాబాద్ -ఎ

405.4 మీ

ఉ : 6. 30 సుప్రభాతం 6. 45 భక్తి రంజని 6. 55 సూక్తిముక్తావళి 7. 15 సంకీర్తనం 7. 30 శాంతా చక్రవర్తి 7. 45 శంకరరావు: సితార్ 8. 15 యెంకి పాటలు

మ : 11. 45 ఉన్నత పాఠశాలకు 12. 30 కార్మికుల కార్యక్రమము 1. 00 మహిళా సమాజం 1. 30 జానకి అయ్యర్ 1. 40 హిం, వా, 2, 20 శంకరరావు: సితార్

సా : 6. 00 స్థానిక ప్రకటనలు 6.15 ప్రస్తుతాంశం 6. 20 బి వరె 7.15 బి వరె 7. 30 చిత్రకదంబం 8 00 నాటిక 8. 30 తెలుగు కావ్యాలే ప్రకృతి వర్ణన్ 8. 45 ఈమానవుపాట 10. 35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ బి

కడప : 265.5 మీ
విశాఖపట్నం : 322.6 మీ
సా : 6. 00 నుండి రా : 9. 30 వరకు

ఉ : 6. 30 ఎ వరె 8. 00 ఎ వరె
మ : 11. 45 వీణ : 12. 30 ఎ వరె 1. 30 శాంతా చక్రవర్తి .1. 40 ఎ వరె
సా : 6. 00 ఎ వరె 6. 20 గ్రామస్థుల కార్యక్రమము 7. 15 గ్రామస్థుల కార్యక్రమము 8.30 సంగీత సుధ 8. 45 ఎ వరె 9. 15 చెప్పుకోతగ్గ వార్తలు 9. 45 వి. ఎస్. లక్ష్మీనారాయన్ 10. 35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ

ఉ : 6. 30 శుభోదయం 6. 45 భక్తి రంజని 6. 55 సూక్తిముక్తావళి 7. 15 చతురంగం 7. 30 వయొలిన్ 8. 15 లలిత సంగీతం 8. 30 ఎ వరె

మ : 12. 30 కార్మికుల కార్యక్రమము 1. 00 మహిళా సమాజం 1. 30 లలిత సంగీతం

సా : 6. 00 స్థానిక ప్రకటనలు 6. 15 ప్రస్తుతాంశం 6. 20 గ్రామస్థుల కార్యక్రమము 7. 15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 నరసవిరోది 7. 45 ప్రసంగం (హిందీ) 8. 00 నాటిక 8. 30 ఫిల్మ్ సంగీతం 8. 45 వాద్యబృందం 9. 45 లలిత సంగీతం 10.00 వయొలిన్ 10.35 ప్రసారసమాప్తి.

మద్రాస్ ఎ

416.7 మీ

ఉ : 6. 45 మంగళగానం 6. 55 అరుల్‌వాక్కు 7. 15 త. వా 7. 30 ఆర్. కోమలవల్లి 8. 00 మధురగీతం

మ : 12. 30 ఉన్నత పాఠశాలకు 1. 00 పెణ్ణులగం 1. 30 గానమంజరి 1. 50 గీతమంజరి 2. 00 త. వా

సా : 5. 30 వీణ 6. 05 ప్రాంతీయ సెయిదిగల్ 6. 20 గ్రామస్థులకు 7. 15 త. వా 7. 30 సెయిది కురిప్పుగల్ 7. 45 నాటిక 8. 00 ఈమానవుపాట 8. 05 ఇసైవణ్ణం 8. 15 రెడియో వార్తావాహిని 8. 30 ఆర్. కోమలవల్లి 9. 30 జానపద గేయాలు 9. 45 నాదస్వరం 10. 30 ప్రసార సమాప్తి.

మద్రాస్ బి

ఉ : 6. 45 ఎ వరె 7. 15 వాద్యగోష్ఠి 7. 30 ఎ వరె

మ : 12. 00 కార్మికుల కార్యక్రమము. 12. 30 ఎ వరె 1. 00 కదంబం 1. 40 గీతమంజరి 2. 00 మధురగీతం

సా : 5. 30 పాశ్చాత్య సంగీతం 6. 05 ఎ వరె 6. 20 వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6. 35 వీణ 7. 15 చిత్రగానం 7. 45 కన్ సరిహద్దులో పాకిస్తాన్ దురాక్రమణ 7. 55 త్రోతల పరిచయము 8. 00 నాటిక 8. 30 ఎ వరె 9. 45 పాశ్చాత్య సంగీతం 10. 35 ప్రసారసమాప్తి.

ఆధునిక వ్యవసాయం:

పేడపురుగు, ముక్కుపురుగు

(జూలై 7వ తేదీ పంచికి తరువాయి)

సంఘజీవనాని కంపడ్డ కీటకాలు, తేనెటీగలు, కందిరీగలు, చీమలు, ఇవి తమ సంతతిని చిన్నతనంలో, అసహాయస్థితిలో సాగిపెంచుతవి. అంటే కొనియ్యారా, లెపిడాప్టెరా కీటకాలలోవలే, గ్రుడ్డు దశతకగా బయటకు వచ్చిన గ్రూవెంటనే ఆహారాన్వేషణకు బయలుదేరక, తమ ఆహారానికి తల్లితండ్రులమీద, ఇతర పరివారంమీద ఆధారపడుతవి. సంఘాలను నిర్మించక, ఒంటరి జీవితాన్ని గడిపే కొన్ని కందిరీగలు, తుమ్మెదలవా కూడా తాము గ్రుడ్లు పెట్టేందుకు ముందర గూళ్ళను నిర్మించి, తమ పిల్లకు ఆహారాన్ని సేకరించి ఆ గూళ్ళలో పాదువుచేస్తవి. తెలివిమీటలు ఎక్కువైన ప్రాణులు, తమ చిన్నతనంలో నిస్సహాయులై, తల్లితండ్రులమీద ఆధారపడటం జీవశాస్త్రంలోని ఒక ముఖ్యసూత్రం. నిస్సహాయులైన లార్వాలకు, సాంఘిక హైమెనాప్టెరా కీటకాలలో పూర్వాపాదశ స్వంత వరకూ, ఎదిగిన పరివారం ఎల్లప్పుడూ ఆహారాన్ని తీసుకుని వచ్చి ఇస్తూ వుంటవి. ఆధారజీవాలైన హైమెనాప్టెరా కీటక కుటుంబాలలో, తమ గ్రుడ్లను దాతదేహంలోనే పొదగడంవల్ల ఆహారాన్వేషణ ప్రసక్తే లేకుండా అవి పెరుగుతవి.

హైమెనాప్టెరా జాతిలో సంఘజీవనం చాలా అభివృద్ధి చెందినదని మనం దువిని చాము. తేనెటీగల పట్టీలు, చీమల పుట్టలు వాటి వాటి స్థావరాలు. తేనెటీగలు, తమ దేహంనుంచి మైనమును తయారుచేసి, దనితో పట్టీలను నిర్మిస్తవి. చీమలు, చెదపురుగుల వలె, భూమిని తొలచి, మట్టి రేణువులను లాలాజలంతో అతికించి పుట్టలను నిర్మిస్తవి. కొన్ని చీమలు ఫలపక్వాల ఆకులను చేర్చి వాటిని తమ లాలాజలంతో అతికించి, ఆ తుట్టలలో నివసిస్తవి.

సంఘజీవనం, కీటకలోకంలో రెండుపార్శ్వాలు మనకు తటస్థపడుతుంది. అవి చెదపురుగులూ, తేనెటీగలూ, చీమలూ కలిగిన హైమెనాప్టెరా జాతిలోను. అయితే సాంఘిక జీవనంలో నిర్ణయించబడ్డ క్రమాలు, ఈ రెండు జాతులలోనూ వేర్వేరుగా వుంటవి. బహ్మాప్టెరాజాతికి చెందిన చెదపురుగుల సంఘ జీవనంలో, సంఘానికి మూలకర్తలైన రాజు, రాణి తప్ప, మిగతా జనాభా అంతా పరివారమే. ఈ పరివారంలో, ఆడ, మగ, అనే విచక్షణ లేకుండా అంతా సంఘానికి వెట్టిచాకిరి వివిధ రీతులలో చేస్తవి. హైమెనాప్టెరా జాతి కీటకాలు సంఘజీవనంలో ఈ లింగభేదాన్ని అతిక్రమిస్తతిలో, నిర్దాక్షిణ్యంగా అనుసరిస్తవి. గ్రుడ్లు పొదగగలిగి, సంఘజనాభాను అభివృద్ధి చేయకలిగిన ఆడ కీటకాలే 'రాణి' అవుతవి. మగ కీటకాలు కించిత్తు పనికూడా చేయక, తిని కూర్చుని రాణికి పుష్టిక్రియలోమాత్రం సహకరిస్తవి. ఒక్కొక్క చీమలపుట్టకుగాని, తేనెటీగకిగాని, ఒకటి, లేక రెండు రాణులు మాత్రం వుంటవి. వాటి చుట్టూరా, దర్బారుతీర్చి మగకీటకాలు అవసరానికి చేచివుంటవి. గూటిలో నూటికి తొంబై పాళ్ళు పరివారమే. ఇవి ఆడపుటకను పుట్టినప్పటికీ, వాటికి లార్వాదశలో అందే ఆహారాన్నిబట్టి, వాటి జననేంద్రియాలు క్షీణించి, చిట్టచివరకు నపుంసకులుగా తయారవుతవి. ఇక వాటి జీవిత సమస్యలు, గూటిని తుత్భవరచడం, రాణికి, మగపురుగులకూ, ఎదుగుతున్న లార్వాలకూ వెట్టివారికి చేయడమే. ఈ పరివారం చీమలలో తమ అవయవ పుష్టివాన్నిబట్టి వెట్టీలు, రక్షకభటులని రెండు రకాలుగా వుంటవి. వెట్టీలు ఊడిగం చేస్తే, రక్షకభటులు పుట్టను పైరుంనుంచి కాపాడటం, తప్పిపోయిన వెట్టీలను తిరిగి పుట్టకు చేర్చడం, పుట్టలో వర్షంవల్ల నీరు చేరితే, వేరే పుట్టను వెట్టీల సహాయంతో తయారుచేసి, సంఘాన్ని అక్కడకు చేర్చటం మొదలైన పనులను చేస్తవి.

రాణి యౌవనం వచ్చిన వెంటనే, గూటిని విడిచి, గగనయానంమీద బయలుదేరుతుంది. యువరాణి వనుసరించి మగపురుగులన్నీకూడ సంభోగయాత్రకు బయలుదేరుతవి. ఆకాశంలో ఎగురుతూ యువరాణిపైకి పోయనకొండీ, విసుగెత్తికొని, అలసట చెందికొని, కార్యదీక్షను మాని మగపురుగులు ఒకదాని తరువాత మంకెటి రాణిని వెంబడించడం మానివేస్తే, చిట్టచివరకు, రాణి పరివారాలలో ఒక్క మగపురుగు మాత్రం మిగులుతుంది. ఈవిధంగా సంకల్పసిద్ధిలో గాని, దేహబలంలోగాని వున్న మగపురుగులన్నిటిలోనూ శ్రేష్టమైన దానికి లొంగి, ఆకాశం నుంచి దంపతులు రెండూ క్రిందకు పడుతవి. ఈ ఆకాశపతనంలోనే సంభోగక్రియ అయి, భూమిమీద వ్రాలిన తరువాత మగకీటకం, రాణిని వదిలిపెట్టే ప్రయత్నంలో విఫలమయి, చనిపోవడం జరుగుతుంది. అంటే శ్రేష్టమైన మగకీటకం రాణిని ఒక్కే ఒక్కసారి పొందగలుగుతుంది. దీని వర్యవసానం, రాణి తన సంతతికి ఒక్కేసారి ఒక శ్రేష్టమైన మగకీటకాన్ని తన సంతతికి తండ్రిగా ఎన్నుకుంటుంది. ఇకమీదట, వైధవ్యంతో గూటిని చేరి, గ్రుడ్లను పొదిగి, సంతతిని సంఘాన్ని అభివృద్ధి చేయడంతప్ప ఈ రాణికి వేరే వాంఛ వుండదు.

పైన చెప్పిన సాంఘిక జీవనంలోని వివరాలు అన్నిరకాలైన, తేనెటీగలలోనూ, చీమలలోనూ, కందిరీగలలోనూ మనం తు. చ. తప్పకుండా చూడగలమనుకోవడం అపహాస్యంటరి జీవితాన్ని గడిపే కందిరీగలు, తుమ్మెదలూ అనేకములున్నవి. ఇవి కూడా గూళ్ళు కట్టుకుని, గ్రుడ్లను పెట్టిన తరువాతగాని పెట్టకపూర్వమేగాని, ఆహారాన్ని పొదగలోయే లార్వాలకు సంబంధించి తమ సంతతి నిస్సహాయస్థితిలో ఎదిగేందుకు తాపత్రయపడుతవని, ముందరే మనం గమనించడమయింది. భూమధ్యరేఖమీదావుండే మనదేశంలో తేనెటీగలు పట్టీలలో ఒక్కొక్క పట్

అవమానకరంగా మారిన విదేశీ అప్పులు

ఇక స్వశక్తిపైనే ఆధారపడాలని కేంద్రమంత్రి శ్రీ సింగ్ హెచ్చరిక

మద్రాసు, జూలై 12 :

ఆర్థిక సాంకేతిక సహాయం కోసరం ఇతోధికంగా భారతదేశం విదేశాలపై అధారపడుతుండటం దేశ గౌరవానికి భంగకరంగా తయారవుతున్నందున విదేశ సహాయాన్ని కోరటం కలిసి వేసే సమయం అన్నమైనదని కేంద్ర పారిశ్రామిక సహాయమంత్రి శ్రీ టి. యన్. సింగ్ ప్రకటించారు.

సహాయంకోసం భారతదేశం చేసిన అభ్యర్థనను కొందరు విదేశీయులు చులకన చేస్తూ మన వ్యవహారాలు అస్తవ్యస్తంగా వున్నందున సహాయం చేయజాలమని చెప్పారని శ్రీ సింగ్ ఆంధ్ర వాణిజ్యమండలి వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ తెలియజేశారు. విదేశీయుల చులకనభావంతో మనదేశంలోని కొందరు వ్యక్తులుసైతం చేతులు కలపటం శోచనీయం.

ఈ వ్యవహారం చాలాదూరం పోయింది. స్వశక్తి పై మనం ఆధారపడటమే ఎంతో ముఖ్యం. ఇతరదేశాలపై యీవిధంగా ఆధారపడటం ఆత్మగౌరవానికి భంగకరమనే విషయం ప్రజలు గుర్తించాలి. ఇకపై ఒక్క ముడి సరుకుకుతప్ప దేనికీ భారతదేశం విదేశీ సహాయం అర్థించరాదని శ్రీ సింగ్ అన్నారు.

"వ్యదేశీ వస్తువుల వాడకం" సూత్రం భారతదేశానికి ఏవిధంగా స్వాతంత్ర్యాన్ని సంపాయించిందో, అదేవిధంగా మనపై మనం ఆధారపడటం అలవాటు చేసుకొంటే ఎన్నో ఆర్థిక సమస్యలనుండి బయటపడగలం.

విదేశీమారకం లోటుగురించి శ్రీ సింగ్ ప్రస్తావించి దేశం ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలో యిది ఒకటి అని అన్నారు. దీనికి ఏదో ఒక మార్గం కనుగొనగలము. స్వశక్తిపై ఆధారపడే మనం యీ సమస్యను పరిష్కరించుకొనగలం.

ప్రభుత్వరంగం విపరీతంగా ప్రయివేటు రంగంలోనికి చొచ్చుకు వస్తున్నదనే విమర్శ గురించి శ్రీ సింగ్ ప్రస్తావించి, యిందులో ఆచరణయోగ్యమైన సర్దుబాటులు ఏవో చేసుకొనవచ్చునని, అచ్చింటికంటే ముఖ్యం వీటివలన లభించే ఫలితాలని శ్రీ సింగ్ అన్నారు.

ఈ రెండురంగాలూ విధ్వంసకారక విరోధమైనవి కావు. అన్యోన్య సహాయకారి మైనవే. ఒకరంగంలో ఏర్పాటులోట్లనేవి వుంటే రెండోరంగం ఆ లోట్లను పూడుస్తున్నది. సిమెంటు పరిశ్రమలో ప్రయివేటు పారిశ్రామికులు పెట్టుబడి పెట్టడానికి ముందుకు రానందున, ఆ పరిశ్రమలో ఉత్పత్తి తగ్గిపోయినందున, ప్రభుత్వరంగంలో ఆ పరిశ్రమ పెట్టడానికి నిశ్చయించడం జరిగింది.

ఈ రెండు రంగాల మధ్యవున్న వివాదాలను వస్తిచెప్పటం ముఖ్యం. మన దేశాన్ని పారిశ్రామికంగా వృద్ధిచేయటానికి మనతరం చేస్తున్నకృషి యిది అని శ్రీ సింగ్ అన్నారు.

ప్రజలపై పన్నుభారం అధికంగా వున్నదనే విషయం శ్రీ సింగ్ అంగీకరిస్తూ, దేశాభివృద్ధికి ప్రజలు చూపుతున్న ఆసక్తికి యిదొక చిహ్నమని అన్నారు.

పరిశ్రమలకు లైసెన్సులు యివ్వటాన్ని శ్రీ సింగ్ సమర్థిస్తూ అనవసరమైన ఖర్చు తగ్గించేందుకు యిది ఎంతో అవసరమని అన్నారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న ఋణసేకరణ విధానం, దిగుమతి లైసెన్సులలో 25 శాతం రిజర్వు బ్యాంకులో డిపాజిట్ చేయాలనే విధానం దేశంలో పారిశ్రామికాభివృద్ధికి భంగకరంగా తయారయిందని యీ సమావేశానికి అధ్యక్షత వహించినఅధ్యక్షుడు శ్రీపి.బ్రహ్మయ్య అన్నారు.

అభివృద్ధి పథకాల నిర్వహణలో వేటికి ప్రాధాన్యత యివ్వాలో సరిగా నిర్ణయించక పోయినందునే అభివృద్ధి కుంటుపడుతున్నది. దేశాదాయంలో సగం వ్యవసాయంవలన లభిస్తున్నప్పటికీ అరంగం యింకా సాంకేతికంగా వెనుకబడే వున్నది. పారిశ్రామికరంగం వృద్ధి చెందాలంటే వ్యవసాయరంగం అభివృద్ధి చేయటం ముఖ్యమని శ్రీ బ్రహ్మయ్య అన్నారు.

పరిశ్రమలకు లైసెన్సులు మంజూరు చేయటంలో ప్రాంతీయ అసమానత్వం తొలగించటం దృష్టిలో పెట్టుకోవాలి. కొన్ని పరిశ్రమలలో ప్రభుత్వరంగం జోక్యం కలిగించుకొనటాన్ని శ్రీ బ్రహ్మయ్య విమర్శిస్తూ సిమెంటు, ప్లాస్టిక్స్, పెట్రో—కెమికల్సు వంటి పరిశ్రమలు ప్రయివేటురంగానికే వదలివేయాలని అన్నారు. ఉత్పత్తికి ఆటంకం కలుగకుండా తమ పనియోగాన్ని కొంతతగ్గించుకొనటంద్వారా దిగుమతులు తగ్గించడానికి వినియోగదార్లు తోడ్పడవచ్చునని శ్రీ బ్రహ్మయ్య అన్నారు

ఇటీవల జారీచేసిన బోనస్ ఆర్డినెన్సు వలన పారిశ్రామికరంగంలో శాంతిని సాధించటంకంటే పనివారలకుంకు, యజమానులకు విభేదాలు ఎక్కువకావటానికి కారణ మవుతుందని ఆయన పేర్కొన్నారు.

—:o:—

బస్సు బోల్తాపడి 23 మందికి గాయాలు

మధురై, జూలై 12 : కుర్తాళం కన్యాకుమారి ప్రాంతాలకు విహారార్థంవెళ్ళివస్తున్న "టూరిస్టు" బస్సు ఒకటి యిక్కడ 13 మైళ్ళదూరంలో బోల్తాపడ్డందువల్లఅందులో 45 మందివిహారయాత్రికులలో23మందిక్షత గాత్రులైనారు. గాయపడ్డవారిని స్థానిక ఎర్ స్కైన్ ఆసుపత్రిలో చేర్చారు. రోడ్డు అంచు, చక్రం బరువుకి కొట్టుకు పోయినందున బస్సు తిరగబడిందని తెలుస్తోంది.

వియత్నాంకు అమెరికా అదనపు సేన

కామ్రూన్‌ఖాతం, (దక్షిణవియత్నాం) జూలై 12: వెయ్యిమంది అమెరికా సైనికులు గల దళం నేడు ఓడలపై నుంచి యిక్కడ రేవులో దిగుతున్నారు. అమెరికా వియత్నాంలో అదనంగా భారీయుద్ధ దింపడల్పు కున్న సేనలరాక నేటి ప్రాతఃకాలం నుంచి ప్రారంభమైంది. అమెరికా ప్రథమ సైనిక దళంలోని రెండవ బ్రిగేడ్‌కు చెందిన యిట్టి పదాతిదళం సైనికులు రావడం యిదే మొదటి సారి. వారు గోర్డాన్ సైనిక నౌకనుంచి, చిన్న నావలలో యిక్కడి హార్బర్‌కు చేరుకొంటున్నారు. సహజసిద్ధమైన వోడరేవుగలయీ ప్రాంతంలో 2500 మంది అమెరికా సైనిక నిపుణులు గొప్పశిబిరాలు నిర్మిస్తున్నారు. ఈ హార్బరు సైగాన్‌కు ఆగ్నేయంగా 188 మైళ్ల దూరంలో వుంది.

ఈ అమెరికా దళాలకు చెందిన మరి 4000 మంది గల బ్రిగేడు, యితర ప్రాంతంలో యితరమైన చోట్ల త్వరలోనే వచ్చి దిగుతారు.

నేడు వచ్చిన 1010 మంది సైన్యం ఈ 2500 మంది యింజనీర్లను కాపాడవల్సివుంటుంది. వియత్నాంలో తీరమంతటా రహదార్లు, వాగు పొరుగాలు పెంపొందించే కార్యక్రమంలో వున్నారు. ఈ ప్రాంతంలో పల గల రైలు రోడ్డు మార్గాలు ఎక్కువగా వియత్‌కాంగ్ అధీనంలో ఉంటున్నాయి.

నేడు యీ సేనను తెచ్చిన గోర్డాన్‌నౌకతో పాటు మరి మూడు 'పరుకులు మోసే నౌకలమీద వారి కావలసిన సామగ్రి దిగింది. ఈ సేనను తెచ్చిన నౌక అమెరికా మంచి జూన్ 25 న బయలుదేరుతుంది.

ప్రధాని శాస్త్రి హామీ

(1 వ పేజీ తరువాయి)

భారతదేశం అంతకుముందే అంగీకరించింది. ప్రస్తుత పరిస్థితినిబట్టి యీ ప్రాంతం అంతటిని భారత పోలీసులే గస్తీకాస్తారు."

ఈ చర్చలో శ్రీయుతులు రాంసుభాగ్ సింగ్, జి. ఎల్. దోషి, సురేష్ దేశాయ్, రవీంద్రవర్మ, ఎ. పి. శర్మ, హేమ్‌రాజు, పి. డి. పాండే, జి. ఎస్. పథక్, పార్టీ కార్యదర్శులు శ్రీ కె. సి. పంత్, శ్రీ శ్రీరామరెడ్డి పాల్గొన్నారు.

పాక్ పత్రికల విమర్శ

కచ్‌బాడవ విషయంలో మధ్యవర్తిత్వం ప్రశ్నే లేదని ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి ఇటీవల చేసిన ప్రకటనను పెక్కు పాకిస్తానీ పత్రికలు విమర్శించాయి.

శ్రీ శాస్త్రి తన ప్రకటనను విశదీకరించవలసియారంటే, భారత్—పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తతను కోరే భారత్‌లోని అతివాదుల దర్శం బెదిరింపుకు ఆయన లొంగిపోయారని భావించవలసిన దురవస్థ ఏర్పడుతుందని 'డాన్' పత్రిక వ్రాసింది.

భారత ప్రధాని తన వ్యాఖ్యలోని అర్థాన్ని గ్రహించి, ఒప్పందం లక్ష్యాలను నమ్ముచేయడానికి ఆ దేశంలో జరిగే ప్రయత్నాలలో భాగస్వామి కాబోరని ఆశించబడుతున్నదని డాన్ పేర్కొన్నది.

సోవియట్ సాంస్కృతిక శాఖామంత్రి శ్రీమతి యెకాటేరినాఫర్ట్‌సేవా (ఎడమవైపు) ఈ నెల 6 వ తేదీన మాస్కోలో శ్రీమతి ఇందిరాగాంధికి విందు చేసినప్పుడు స్వాగతమిచ్చిన దృశ్యం. (యు. పి. ఐ.)

'ఆహార ధాన్యాల స్వేచ్ఛా వాణిజ్యానికి అవకాశం లేదు'

వర్తకులు ప్రభుత్వ ఆహారసంస్థ ఏజెంట్లుగా మాత్రమే పనిచేయాలని శ్రీ పాయ్ ప్రకటన

తిరువేంద్రం, జూలై 12 :

ఆహార ధాన్యాలలో పూర్తిగా స్వేచ్ఛా వాణిజ్యం నెరపే రోజులు గతించాయని భారత ఆహార సంస్థ అధ్యక్షుడు శ్రీ టి. ఎ. పాయ్ నేడిక్కడ పేర్కొన్నారు.

దక్షిణ ప్రాంతీయ ఆహారమండలాన్ని పునరుద్ధరించే విషయమై విలేకరులు అడిగిన ప్రశ్నలకు శ్రీ పాయ్ సమాధానమిస్తూ ఇలా అన్నారు : "ఆహారధాన్యాల విషయంలో పూర్తిగా స్వేచ్ఛావాణిజ్యం జరిపే రోజులు పోయాయని నేను అనుకొంటున్నాను. ఆహార ధాన్యాలకొరత చాలాకాలంపాటు కొనసాగుతుంది. అందువల్ల సక్రమపంపిణీని గురించి శాస్త్రీయ పద్ధతులలో ఆహారధాన్యాల నిల్వలను గురించి, రవాణాను గురించి ఆలోచించవలసి వున్నది. క్రమబద్ధమైన కృషివల్లనే ప్రస్తుతపు సవాలును మనం ఎదుర్కొనగలుగుతాము".

"ప్రస్తుతం మనకు ఎదురైనది స్వేచ్ఛా వాణిజ్యం సమస్య కాదని, లభ్యమైన సరకును అందరికీ సమంగా పంచిపెట్టే సమస్య" అని ఆయన అన్నారు.

మిగులు రాష్ట్రాలలో తలకు 16 అవున్సుల చొప్పున, కేరళవంటి తరుగు రాష్ట్రాలలో తలకు ఆరు అవున్సుల చొప్పున పంచజాలమని ఆయన చెప్పారు.

ప్రయివేట్ వాణిజ్యసంస్థలు, సహకార సంస్థలు కొన్ని నిబంధనలకు లోబడి, భారత ఆహారసంస్థ ప్రతినిధులుగా పనిచేయడానికి అవకాశం కలదని ఆయన అన్నారు.

ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు మాత్రమే పరిమితమైవున్న సంస్థ కార్యకలాపాలను త్వరలోనే మధ్యప్రదేశ్, ఒరిస్సా, పంజాబ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు విస్తరింపజేయగలమని, త్వరలో బెంగళూరులో సమావేశంకానున్న ముఖ్యమంత్రులు నిర్ణయిస్తే మొత్తం దేశానికి విస్తరింపజేస్తామని ఆయన తెలియజేశారు.

ఆంధ్రనుంచి నౌకలద్వారా బియ్యం ఎగుమతి

ఆంధ్రప్రదేశ్‌నుంచి కేరళకు బియ్యాన్ని, లోడ్డుమార్గననే కాకుండా జలమార్గాన కూడా రవాణా చేయడానికి ఏర్పాట్లు జరిగినవని, ఆంధ్రా బియ్యంతో మొదటినౌక జూలై 15, 16 తేదీలవాటికి కేరళ చేరుకొనగలదని ఆయన వెల్లడించారు.

—:o:—

ఉక్కుఫ్యాక్టరీ స్థలంపై ఒకటి రెండు నెలల్లో కేంద్ర నిర్ణయం

మద్రాసు, జూలై 11 : విదవ ఉక్కు కర్మాగార నిర్మాణానికి స్థలం విషయమై ఒకటి లేక రెండు నెలలలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం గైకొంటుందని కేంద్ర మంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

విశాఖపట్టణం ఉక్కు కర్మాగారానికి అనుకూలమైన స్థలంగా ఆంగ్లో అమెరికన్ నిపుణుల బృందం చేసిన సిఫారుసును పురస్కరించుకొని చెంగేలిన వివాదం గర్హనీయమని ఆయన అన్నారు.

సేలం ప్రాంతంలో లభించే ముడి పదార్థాలు తగిన వైతే వాటిని ఉపయోగించుకోవాలనీ, అక్కడ ఉక్కు కర్మాగారం నెలకొల్పే విషయంలో, జపానీ కాక, ఫ్రెంచి—జర్మన్ సంస్థలు కూడా ఆసక్తి చూపుతున్నవని ఆయన అన్నారు.

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్క్, జూలై 12:

ప్రారంభం ధర	30.10
ముగింపు ధర	•

మారకద్రవ్య కొరత దృష్ట్యా ప్రాజెక్టులనిర్మాణంలో పొదుపు

జాతీయాభివృద్ధి మండలి వనరుల సంఘం సలహా

న్యూఢిల్లీ, జూలై 11 : నాలుగవ ప్రణాళిక పెట్టుబడిలో ఏర్పడిన లోటు భర్తీచేయడం గురించి చర్చించిన జాతీయాభివృద్ధి మండలి వనరుల సంఘం నిర్ణయాలలో మరికొన్ని ఈ దిగువ విధంగా ఉన్నాయి

చతుర్థ ప్రణాళికలోని రాజకీయ, అభివృద్ధి పరిణామాలు ఇంకా తీవ్రంగా వుండవచ్చని జాతీయాభివృద్ధి మండలి వనరుల సంఘం అభిప్రాయ పడ్తుతున్నట్టుగా అధికార వర్గాలు చెప్తున్నాయి. వనరులను సంపాదించడం చిక్కులలో కూడుకున్న పని అనే విషయాన్ని ఈ సంఘం గుర్తించింది. కాబట్టి ప్రయత్నంలో జాతి తన బాధ్యతను గుర్తించాలని ఈ సంఘం అభిప్రాయ పడింది.

రాజ్యాంగంలోని 269 అధికరణం క్రింద (పన్నులు విధించి, వాటిని వసూలుచేసి ఆ సొమ్మును రాష్ట్రాలకు ఇవ్వడం) కేంద్రం విధించగల పన్నులను పరిశీలించాలన్న ముఖ్య సూచనను కూడా ఈ సమావేశంలో చేయడం జరిగింది. పన్నుల విషయంలో రాష్ట్రాల పరిమితులను విస్తృత పరిచేందుకుకాను ఇలా చేయడం జరిగింది.

వ్యవసాయంలో పెట్టుబడులకు రూపొందించే వ్యవసాయ, నీటి పారుదల, పారిశ్రామిక ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యతకు ఇవ్వాలని ఈ సంఘం అంగీకరించింది.

చేపట్టిన ప్రాజెక్టులనుంచి సత్వర ఫలితాలను సాధించాలని కూడా ఈ సంఘం నొక్కి చెప్పింది. విదేశీ మారక ద్రవ్యంలో పొదుపు పాటించవలసిన దృష్ట్యా పథకాలకు ప్రాధాన్యత నివ్వడంలో జాగ్రత్త వహించాలని కూడా ఈ సంఘం చెప్పింది.

తృతీయ ప్రణాళికలో వున్నదానికన్నా విదేశీ సహాయం చతుర్థ ప్రణాళికలో ఎక్కువగా వుండకపోవచ్చునని ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఈ సంఘానికి చెప్పినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న విదేశీ మారక ద్రవ్యం ఇబ్బందులను అధిగమించగలమనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

ఆర్థిక రంగంలో అభివృద్ధివల్ల దేశంలోనే వనరులను తగినంతగా పెంచవచ్చని ఆయన అన్నారు. ఉదాహరణకు వ్యవసాయోత్పత్తిలో ఏడాదికి 10 శాతం పెంచినట్లయితే మన సమస్యలలో చాలావరకు పరిష్కారమవ్వవోతాయి.

పైనాన్సు కమిషన్ నివేదికలో రాష్ట్రాలు ఎదురు చూస్తుండడాన్ని శ్రీ కృష్ణమాచారి ప్రస్తావించి, పన్నుల ఆదాయంలో కొంత భాగాన్ని కేంద్రంనుంచి రాష్ట్రాలకు అభివృద్ధి పథకాలకోసం ఇచ్చినంతమాత్రాన సాధన సంపత్తిని సాధించే సమస్య పరిష్కారమవ్వజాలదని అన్నారు.

సంతృప్తికరంగా ప్రణాళికా కార్యక్రమాలు జరిగేటట్లుగా చూస్తే తృతీయ ప్రణాళిక ఎదుర్కొన్న చిక్కులనే చతుర్థి ప్రణాళిక కూడా ఎదుర్కోవలసి వుంటుందని ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం హెచ్చరించారు.

ఒక అభివృద్ధి పథకం నుంచి మరొకదానికి వనరులను తరలింపచేయడాన్ని ఆయన విమర్శించారు. నీటి రేట్లు, వాణిజ్య పంటలపైన సర్చార్జి, నీటి పారుదల విషయాలకు సంబంధించి విద్యుచ్ఛక్తి రేట్లవల్ల ఆదాయం రాగలదని ఆయన సూచించారు

వాణిజ్య పంటలపైన తగినంతగా సర్చార్జీని విధించినట్లయితే ఆహార పంటల నుంచి భూమిని వాణిజ్య పంటలను పండించడానికి మళ్లించడాన్ని అదుపులో పెట్టవచ్చని ఆయన అన్నారు.

రాష్ట్రోద్యోగులకు అయిదు సంవత్సరాల వేతన విధానం, జీతాల పెరుగుదలతోపాటు నిర్బంధ పొదుపు పథకాలకు లైన్సులకు ఇచ్చే విధానం, మండలాల ప్రాతిపదిక మీద పన్నులను పెంచడం, ప్రభుత్వ ఖర్చులను, ఆహార దుర్వినియోగాన్ని తగ్గించడం మొదలైన విషయాలు రాష్ట్రాల ముఖ్య మంత్రులు, ఆర్థిక మంత్రులు చేసిన సూచనలలో వున్నాయి.

భూమిశిస్తుపై సర్చార్జీ, భూమిని నిలువలను, స్వాధీనం పట్టణ ప్రాంతాల ఆ నిలువల పెరుగుదలను నిరోధించడం కూడా ఆ సూచనలలో వున్నాయి.

చతుర్థ ప్రణాళికా సంగ్రహ వివరాలను పరిశీలించడానికి ఆగస్టు 9, 10 తేదీలలో ఇక్కడ సమావేశం కానున్న జాతీయాభివృద్ధి మండలి ముందు ఈ సంఘం సిఫారుసులను ఉంచడం జరుగుతుంది.

పైనాన్సు కమిషన్ నివేదికను ప్రచురించిన తర్వాత వనరుల సంఘం మరొకసారి సెప్టెంబరులో సమావేశం కావచ్చు.

దేశం తన స్థాయిని మించి విస్తరించిందని అందువల్ల ఆర్థిక రంగంలో అనిశ్చిత పరిస్థితి కలుగుతుందని ఆశోక్ మెహతా నేడు చెప్పారు. మనం భవిష్యత్తును మరొక విధంగా ఎదుర్కొనవల్సియుంటే మన సమస్యలు విషమిస్తాయి. ఆర్థిక రంగంలో ఏర్పడిన వ్యవస్థతను సరిదిద్దడం తప్పని సరి. ప్రణాళిక కోసం వనరులను పెంపొందింప చేయడానికి తీసుకొనవలసిన చర్యల గురించి ఆయన ప్రస్తావిస్తూ, కేంద్రం రాష్ట్ర విభాగాలలోని ప్రభుత్వ సంస్థలలో 3.5 శాతం నుంచి ఇంకా ఎక్కువ సంఖ్యకు లాభాలు పెరగాలని అన్నారు.

విద్యుత్ శక్తి సంస్థలోని లాభాలలో వివిధ రాష్ట్రాల మధ్య ఉన్న లేదాలను తొలగించాలి. నాల్గవ ప్రణాళికకు వనరులను పెంపొందించేందుకు కేంద్రం, రాష్ట్రాలు అనుబంధ బడ్జెట్‌లను ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే ప్రవేశ పెట్టాలని శ్రీ మెహతా కోరారు.

విదేశీ సహాయాన్ని గూర్చి ఆయన ప్రస్తావించి, దేశం లోపల వనరులను పెంపొందించడాన్ని బట్టి విదేశీ సహాయం ఆధారపడి ఉంటుందని అన్నారు. ఎగుమతులను అధికతరం చేయాలి. అభివృద్ధి పథకాల పెట్టుబడులకుగాను ఎక్కువగా పొదుపు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నేటి సమావేశానికి శ్రీమతి సుచేత కృపలాని, శ్రీ ఎం. భక్తవత్సలం, శ్రీ మోహన్ లాల్ సుఖాడియా, శ్రీ ఎస్. కె. ముఖర్జీ, శ్రీ ఫక్రూద్దీన్ అలీ అహమ్మద్, శ్రీ ఎం. కె. వాంఖెడే, శ్రీ ఆర్. వెంకట్రామన్, శ్రీ కైలాస్ ప్రకాశ్‌లు హాజరైనారు.

ఇద్దర్ని కత్తితో పొడిచిన వ్యక్తి

చాదర్‌ఘాట్ పోలీసులచే అరెస్టు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 12 : గత సాయంకాలం ఇక్కడి కిట్టల్‌గూడా ప్రాంతంలో అజీజుల్లాఖాన్ అనేషఖాన్, కొట్లాట సందర్భంగా ఒక కుర్రవాడ్ని కత్తితో పొడిచి పారిపోయాడు.

ఈ సమాచారం అందినవెంటనే చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. పి. రాజు, పోలీసులతో హుటాహుటిన అక్కడకు వెళ్లి ఖాన్‌కోసం రెండుగంటలపేపు గాలించి, అతన్ని అదుపుచేశారు.

అజీజుల్లాఖాన్ నిన్న గద్దియన్నారలోని ఒక కల్లు దుకాణంవద్ద హసీమ్ అనే మరొకవ్యక్తికూడా కత్తితో పొడిచి పారిపోయినట్లు తెలిసింది. గాయపడిన హసీమ్, రక్తధారలతో చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషనుకు వచ్చి సహాయం కోరగా, వారు అతన్ని ఆసుపత్రితో చేర్చి పైదాబాగ్‌కు కేసును తెలియజేశారు.

షాఖాన్ గత జీవితాన్ని గురించి దర్యాప్తు కొనసాగుతున్నది.

పెకింగ్, జూలై 12 : అమెరికా దురాక్రమణను ప్రతిఘటించే నిమిత్తం మొదటి వలంటీర్లదళం హానోయ్‌నుంచి బయల్దేరి వెళ్ళినట్లు నవచైనా వార్తాసంస్థ తెలియజేసింది. ఆ బృందం ఎక్కడికి వెడుతున్నదో వెల్లడికాలేదు.

గోదావరిబరాజ్, ఉక్కుకర్మాగారం సాధనలో బ్రహ్మానందరెడ్డి కృషి

కేంద్ర మంత్రి సంజీవరెడ్డి ప్రశంస

(స్వకీయ విలేఖరి) తిరుపతి, జూలై 11 :

"ప్రజాభ్యుదయాన్ని ఎవరూ నిరోధించలేరు. న్యాయమైన, సహేతుకమైన కోర్కెలకు ఎవరూ ఎదురు నిలువలేరు. ఒక వ్యక్తి తనకు కొన్ని విషయాలు ఇష్టం లేనందువల్ల వాటిని నిలిపివేస్తానని చెప్పగల రోజులు పోయాయి" అని కేంద్ర ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి వక్కాణించారు.

రేణిగుంటలో జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల కొత్త భవనాలు శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేస్తూ గోదావరి బరాజ్ సాధనకు శ్రీ బ్రహ్మానందరెడ్డి చేస్తున్న కృషిని గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంలో జరిగిన సభకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతవహించారు.

శ్రీ సంజీవరెడ్డి తమ ప్రసంగంలో ఇలా అన్నారు : "శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వం ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి చెందుతున్నది. అయిదవ ఉక్కు కర్మాగారం స్థాపన విషయంలో నిపుణుల బృందం అభిప్రాయం, శ్రీ బ్రహ్మానందరెడ్డి వాదన ఎంత సరియైనవో చెప్పడానికి మరో తార్కాణం అని పేర్కొనవచ్చును. ఎక్కువ పంగులలో, ఉక్కు కర్మాగారం స్థాపనకు విశాఖపట్నం తగిఉన్నదని ఆంధ్రప్రదేశ్ ప్రజలు చెప్పడం సమంజసం."

ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందజేసి ప్రయోజనం పొందవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ శ్రీ సంజీవరెడ్డి ఇంకా ఇలా అన్నారు: "మంత్రులను, ప్రభుత్వాన్ని విమర్శించడం తేలిక. మంత్రులు మీ ప్రతినిధులు. ప్రభుత్వం ఎంత కాలం అధికారంలో ఉన్నా ప్రజల అండదండలు లేనిదే సత్కార్యాలను అభివృద్ధిని సాధించగలదా ? అయితే ఈ సందర్భంలో ఆంధ్రప్రజలు సర్వదా మాకు సంపూర్ణ సహకారం ఇస్తున్నారు. అక్కడక్కడ కొన్ని తప్పులు ఉండవచ్చు. అది ఎవరికైనా సాధారణమే." అని శ్రీ సంజీవరెడ్డి వివరించారు.

అనంతరం ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ దేశంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలని అన్నారు. దేశంలో అన్ని ప్రాంతాల వారు అభివృద్ధి చెందే అవకాశం ఉండాలని ఆయన చెప్పారు.

ఆంధ్రులు స్వార్థపరులు కారని ముఖ్యమంత్రి వక్కాణించారు. మన అభ్యర్థన న్యాయం మయినది, సహేతుక మయినదీనని బుజువయిందని శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు. ఆందోళనలను గురించి ప్రస్తావించి శుష్క నినాదాలు, ఉపన్యాసాల వల్ల ఫలితం ఉండదని ఆయన అన్నారు. మన వాదన సరియైనప్పుడు మనం సమానం కోల్పోరాదని ముఖ్యమంత్రి తెల్పారు.

మన న్యాయమైన కోర్కెను సాధించుకుంటే నాయకులకు ఒకటికి వాలుగు పార్లు నచ్చ చెప్పాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ప్రముఖ మయిన దని ఆయన చెప్పారు. మంచినీటి సౌకర్యం కలుగజేయవలసిందిగా రేణిగుంట పంచాయతీవారు విజ్ఞప్తి చేశారు. ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తిరుపతి కళ్యాణి రిజర్వాయర్ పథకం గురించి ప్రస్తావించి 175 లక్షలు ఖర్చు కాగల ఆ పథకం పూర్తి అయిన తర్వాత తిరుపతి అవసరాలు తీరి, రేణిగుంటకు కూడా తోడ్పడవచ్చని అన్నారు. కళ్యాణి పథకానికి ప్రత్యామ్నాయం లేదని, ముమ్మందు తిరుపతి—రేణిగుంట కలిసి పోగలవని ఆయన అన్నారు. తిరుపతి దేశంలో ప్రముఖ విద్యా కేంద్రం కావాలని తామంతా ఆకాంక్షిస్తున్నామని ముఖ్యమంత్రి తెల్పారు.

సహకార సంఘాల ద్వారా టోకు వ్యాపారం అసాధ్యం

వర్తక సంఘం వార్షిక సభలో శ్రీ సుదర్శనం ప్రభృతుల సూచన

(స్వకీయ విలేఖరి)

బందరు, జూలై 11 : "దేశంలో ఏర్పడే చిక్కులకు, కరువులకు, ధరల పెరుగుదలకు కారణం వర్తకులని ఆరోపిస్తున్నారే కాని, అసలు మూలకారణా లేమిటో మాత్రం విచారించడమేలేదు." అని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పారిశ్రామిక మండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ మద్ది సుదర్శనం మొన్న రాత్రి ఇక్కడ టోకు, కమిషన్ వర్తకుల సంఘ నవమ వార్షికోత్సవసందర్భంగా ప్రసంగిస్తూ అన్నారు.

ఈ కొరతలకు మారక ద్రవ్యం కొరత, పంపిణీ విధానంలో లోపాలు కారణాలనీ, సహకార సంఘాల ద్వారా టోకు వ్యాపారం సాధ్యం కాదనీ, అలాగే ధాన్య వ్యాపార కార్పొరేషన్‌కు కూడా సాధ్య పడదనీ ఆయన అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు : వర్తక సంఘాలు హీన స్థితిలో ఉన్నాయి. శాసన సభలలో వర్తకులకు ప్రాతినిధ్యం లేదు. మన రాష్ట్రంలో వర్తకుల చిక్కులూ అధికంగా ఉన్నాయి.

ప్రభుత్వ శాఖలలో దుబారా తగ్గటం అవసరం. అభివృద్ధి దశలో పన్నులు తగ్గే అవకాశం లేదు.

పంజాబ్‌లో పలెనే మన రాష్ట్రంలో కూడా ప్రభుత్వంపై ఆధార పడకుండా సన్నయం కృషితో పరిశ్రమల అభివృద్ధి పరచాలనీ, ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలు పారిశ్రామికంగా వెనుకబడినవనీ, వర్తకులు, వర్తక సంఘాలు తగు కృషి చేసినప్పుడు మన రాష్ట్రం తొలగుతుందనీ ఆయన అన్నారు.

సభలో ప్రారంభోపన్యాసం చేస్తూ గుడివాడ వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ మద్ది మోహనరావు ఇలా అన్నారు:

కేంద్ర, రాష్ట్ర శాసనాలు వల్ల వర్తకుల సమస్యలు అధికమైనాయి. వర్తక లోకంలో భీతావహం కలిగిస్తున్నది. అమ్మకం పన్ను అధిక సవడంవల్ల వర్తకుల బాధలు అధికమైనాయి.

సహకార సంఘాలలో సహకారం లేదు. ఎన్నికలలో వోడిపోయిన వారికి అధికారం కట్టబెట్టడానికి ప్రభుత్వం వీటిని ఏర్పాటు చేసింది. పారిశ్రామిక వాడలలో ఏడాదికి 15 రోజులు మాత్రమే సరిపోయే ముడి సరుకులు సరఫరా అవుతున్నాయి.

శ్రీ మున్నలూరు బ్రహ్మానందం, కృష్ణా జిల్లా వాణిజ్య మండలి ఉపాధ్యక్షుడు శ్రీ పడ్డి రంగారావు, శ్రీ కాలేపల్లి శ్రీరామశాస్త్రి ప్రభృతులు వర్తకుల ఇబ్బందులను వివరించారు. అధికార యంత్రాంగంలో అవినీతిని విమర్శించారు.

సభారంభంలో శ్రీ పి. వి. నారాయణరాజు ప్రార్థన చేశారు. కార్యదర్శి శ్రీ కొల్లా రామకృష్ణారావు నివేదిక సమర్పించారు. సంయుక్త కార్యదర్శి శ్రీ దింటుకుర్తి అచ్యుతరావు వందన సమర్పణ చేశారు. "దంతవేదాంతం" నాటకం ప్రదర్శించారు. సాయంత్రం తేనీటి విందు, రాత్రికి భోజన విందు జరిగాయి.

నేను బ్యాంకుకోసం చూసున్నప్పుడు

నేను చూచే బ్యాంకు నాకు అన్ని సౌకర్యాలు కల్పించగలదిగాను. దానిలో నేను ఖాతా పెట్టినప్పుడు, అది అక్కడి ఖాతాలలో స్వల

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. ఆషాఢ శు॥ పూర్ణిమ: 1965 సం. జూలై 13 మంగళవారం మంగళ॥ పూర్ణిమ: రా. 8—56: పూర్వాషాఢ: రా. 7-37; వర్జ్యం: తె. 4—25 మొదలు.

1965 సం. జూలై 14 బుధవారం బుధ॥ వృత్తిక రా. 10—43; ఉత్తర: రా. 10-1; శే. వర్జ్యం: ఉ. 6—11 కు వర్జ్యం: రా. 2-25 మొదలు 4-11 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
తరువాత యుత్రియము తన మనంబునకగు దా
పరులకు నవి సేయకునికి
తరియనము పరమ ధర్మవిశదములెల్లన్.
(మహాభారతము)

శ్రీవిశ్వావసునామ సం. ఆషాఢ శు॥ పూర్ణిమ
మంగళవారం

రు 1600/- కోట్లు

—:o:—

కర్నూలుజిల్లా రాజకీయ మహానభలో ఇచ్చిన లధ్యక్షోపన్యాసములో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఒక ముఖ్య విషయం చెప్పారు. రాష్ట్రం చేపట్టిన ప్రణాళిక 700-775 కోట్ల రూపాయిల పెట్టుబడి కలిగినది అయినా ఆ ప్రణాళిక కాలంలో దాదాపు రు 1600 కోట్లవరకు అభివృద్ధి పనులకు గాను రాష్ట్రంలో ఖర్చు కావచ్చునన్నారు. అంటే ఇంత పెట్టుబడిని ప్రభుత్వం సమకూర్చుకొని ఖర్చుపెట్టుతుందని కాదు. పబ్లిక్ రంగము, ప్రైవేటురంగము రెండు కలసి ఇంతటి మొత్తాన్ని పెట్టుబడి క్రింద పెట్టగల కార్యక్రమాలు వున్నవని, ఆ కార్యక్రమాలను అమలు జరుపగల అవకాశం వున్నదని ఈ మాటల అర్థం.

ఈ కార్యక్రమాలను రాష్ట్ర ప్రణాళిక విభాగం వారు పూర్వమే తయారుచేసి వున్నారే అనుకున్నా, ముఖ్యమంత్రి ఆ విషయాన్ని ఇప్పుడే ఇలా బయట పెట్టడంవల్ల, అంతటి కార్యక్రమం పూర్తిగా కాకపోయినా చాలావరకు అమలు జరుపవచ్చు నన్న ధైర్యం ఆయనకు కలిగిందని, అందుకే ఈ విషయాన్ని ఇప్పుడు ఇట్లా వెల్లడిచేశారని అనుకోవలసి వస్తున్నది.

దేశంలో ప్రణాళికలు ప్రధానంగా రెండు విభాగాలుగా వుంటున్నా, నిజానికి మూడు విభాగాలుగా అమలు జరుగుతున్నాయి. ఒకటి ప్రభుత్వ రంగం. ఇది రెండు విభాగాలుగా వుంటున్నది. రాష్ట్రరంగము, కేంద్రరంగములని. ఈ రెంటిని రెండువిభాగాలుగా తీసుకొంటే మూడో విభాగం ప్రైవేటు రంగం. ఇప్పుడు ముఖ్యమంత్రి చెప్పిన మాటలకు ఈ మూడు రంగాలలో కాక విభాగాలలో రాష్ట్రానికి సంబంధించివున్న కార్యక్రమాలకు పెట్టుబడిక్రింద నాల్గవ ప్రణాళిక కాలంలో దాదాపు రు 1600 కోట్ల రూపాయలు అయివుంటుంది.

ఎందుచేతనంటే రాష్ట్ర రంగంలో ముప్పాయిదా ప్రణాళికలో అందనా జేసిన పెట్టుబడి రు 700-775 కోట్లు. ఇప్పుడు ముఖ్యమంత్రి చెప్పిన రు 1600 కోట్లు లెక్కలోకి రావాలంటే మరో రు 825 కోట్లు పైచిలుకు అవసరం అవుతున్నది. ప్రైవేటు రంగమొక్కటి, అందులో మన రాష్ట్రంలో, ఇంతటి మొత్తాన్ని సమకూర్చుకోగలదా? అందు చేతనే ముఖ్యమంత్రి 5 వ ఉక్కు ఇప్పుడు ప్రకటించి పుంటారు.

కర్మాగారాన్ని ఇక్కడ దృష్టిలో పెట్టుకొని ఈ మాటలు అంటున్నారా? లేక రాష్ట్రప్రభుత్వంతో సమంగా ప్రైవేటు రంగంకూడా ఈ నాల్గవ ప్రణాళికలో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్నారా? అని ఆలోచించవలసి వస్తున్నది.

రాష్ట్రంలోని ప్రైవేటు వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు లాభమై ఇంత ఎత్తున పెట్టుబడులను సమకూర్చుకొనడం కష్టంగనుక ఇతర రాష్ట్రాల నుండి ప్రైవేటు పారిశ్రామిక వేత్తలువచ్చి మహారాష్ట్రంలో పెట్టుబడిని పెట్టినా, ఆ మొత్తం ఇంతగా వుంటుందనే ఆస్కారం కనిపించదుకనుక, ముఖ్యమంత్రి ఈ మాటల్లో కేంద్రరంగం కార్యక్రమమే ఏదో మనలు తున్నట్లు భావించక తప్పదం లేదు.

ఆ కేంద్ర రంగం సరి శ్రమలో పెద్ద మొత్తం పెట్టుబడి గల ప్రాజెక్టు మన రాష్ట్రంలో ఏర్పడడానికి అవకాశం వున్నది ఒక్కటే ఉన్నది. అది 5 వ ఉక్కు కర్మాగారం. దీని పెట్టుబడి రు 450/- కోట్లు. ఏదో ఘోరమైన అవాంతరం ఏర్పడితే తప్ప, ఆ కార్మాగారం మన రాష్ట్రంలోనే ఏర్పడివలసి వున్నది. అప్పుడు ముఖ్యమంత్రి పేర్కొన్న రు 1600 కోట్ల పెట్టుబడితో దాదాపు రు 1200 కోట్ల వరకు పెట్టుబడికి లెక్క తేలుతున్నది.

పోతే దాదాపు ఇంకో 400 కోట్లు ప్రైవేటు రంగం వారు పరిశ్రమల మీద పెట్టవలసి వుంటుంది. నాల్గవ ప్రణాళిక ముసాయిదాలో ఈ రంగంలో దాదాపు రు 150 కోట్లదాకా పెట్టుబడి పెట్టడం సాధ్యం కావచ్చునని అంచనా వేశారు. మొదటి రెండు ప్రణాళికలలో రాష్ట్రంలో ప్రైవేటు రంగంలో 46 కోట్ల రూపాయలు పరిశ్రమల మీద పెట్టడం జరిగింది. మూడవ ప్రణాళికలో ఈ రకం పెట్టుబడులు 55 కోట్లదాకా వుండవచ్చునని అంచనా వేస్తున్నారు. ఈనడ్డలిలో నాల్గవ ప్రణాళికలో అంచనా వేసిన 150 కోట్లు పోనూ మిగిలిన 250 కోట్లు సమకూరడం తేలికయా? అయితే ఈ మొత్తం కూడా ప్రైవేటు రంగంలో ఒక గూడు వచ్చుననే ధైర్యం ముఖ్యమంత్రికి వుండి ఉంటుంది.

ఎందుచేతనంటే ప్రభుత్వం ఇటీవలనే రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టే వారికి విద్యుత్ సరఫరా సౌకర్యాలు, అప్పుకం ఎన్నులో రాయతీలు మొదలైన వెసులుబాట్లనుకలిపిస్తానని చెప్పి వున్నది. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు కూడా అనుకూల పరిస్థితులు ఏమీలేవు. మూడవ ప్రణాళిక అంతానికి రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి 500 మెగావాట్లను దాటిపోతుంది. తృతీయ ప్రణాళిక ప్రారంభం నాటి స్థితిలో చూస్తే ఇది గొప్ప విశేషమేనని చెప్పాలి. నాల్గవ ప్రణాళికలో విద్యుత్ ఉత్పత్తికి 200 కోట్ల రూపాయలు కేటాయించబడుతున్నది. ఈ కారణాల చేత రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత అన్నది తిగ్గకపోయినా పరిశ్రమలకు సరఫరా చేసే విషయంలో ప్రాధాన్యత పెట్టుకొని వ్యవహరిస్తే ఏదో విధంగా సర్దుబాటు చేసుకోవచ్చు. ఇతర రాష్ట్రాల నుంచి జేశాల నుంచి కూడా ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించ వచ్చు. ఆ ధైర్యంతోనే ముఖ్యమంత్రి ఈ విషయాన్ని ఇప్పుడు ప్రకటించి వుంటారు.

యాత్రీకుల చిరకాలవాంఛ తీర్చిన

భద్రాద్రి వంతెన: దాని విశిష్టత

శ్రీరామనవమి ఉత్సవ సమయంలోనూ సంవత్సరంపొడవునా భద్రాచలం వెళ్లి తీర్థయాత్రికుల సౌకర్యార్థం గోదావరినదిపై వంతెన నిర్మించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించి రెండవ ప్రణాళికలో యీ వంతెనకై 57 లక్షల రూపాయలను మంజూరు చేసింది.

1959 డిసెంబరు 16 వ తేదీని యీ వంతెన నిర్మాణానికి అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శంఖుస్థాపన చేశారు.

నేడు రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ యీ వంతెనకు ప్రారంభోత్సవం చేస్తున్నారు.

గోదావరి నదికి భద్రాచలంలోని శ్రీరామదేవాలయానికి కొంత గత చరిత్ర ఉన్నది.

గోదావరి నది దక్షిణ భారతదేశంలోని నదులలో కెల్లా పెద్దదైనది. భారత దేశం నదులలోకెల్లా మూడవ పెద్దది. పశ్చిమ కనుమలలోని త్రయంబక్‌లో జన్మించిన గోదావరి నది పశ్చిమ దిశనుండి తూర్పు దిశగా 900 మైళ్లు ప్రవహించి బంగాళాఖాతంలో కలిసిపోతోంది. ఆంధ్ర ప్రదేశ్‌లోనే యీ నది 500 మైళ్లు దూరంలో ప్రవహిస్తున్నది.

ఉత్తర జిల్లాలయిన శ్రీకాకుళం, విశాఖ, తూర్పుగోదావరి, భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాలకు గోదావరినదిపై నుండి వెళ్ళాలంటే వంతెనలూ రోడ్డు మార్గాలూ లేవు. గోదావరికి ఉపనదులైన గౌతమి, వశిష్ట, ఆత్రేయ ప్రాంతాలలో రెండు వంతెనలు నిర్మాణంలో ఉన్నాయి.

గోదావరినదిపై తూర్పు ఒడ్డున భద్రాచలం వున్నది. భద్రాచలంవురాతనమైన పవిత్రక్షేత్రం. భద్రాచలానికి ఒక విశిష్ట చరిత్ర కూడ వున్నది.

ఈ ప్రాంతంలోనే శ్రీరామచంద్రుడు సతీవియోగం పొందాడు. ఈ ప్రాంతానికి వచ్చినపుడు దర్శనమీయగలని భద్రమహర్షికి కోదండరాముడు చేసిన వాగ్దానాన్ని యిక్కడే నెరవేర్చాడు. శ్రీరామచంద్రమూర్తి రాముకు జ్ఞాపకార్థంగా భద్రక్క అనే కొండజాతి వనిత యిక్కడ ఒక చిన్న దేవాలయం నిర్మించినట్టు చెప్పుకొంటారు.

రామదాసుచే ఆలయ పునరుద్ధరణ

1660 లో కంచెర్ల గోపన్న 6 లక్షల రూపాయలు వెచ్చించి రామాలయాన్ని పునరుద్ధరించాడు. కంచెర్ల గోపన్న అటుపిమ్మట రామదాసుగా చరిత్రప్రసిద్ధికెక్కాడు. ఈ ప్రాంతానికి తహసీల్దారుగా వున్నప్పుడు ఆయన సమాలుచేసిన ప్రభుత్వ సొమ్ముతో కొన్ని యీ ఆలయ పునరుద్ధరణకు వినియోగించటం, యీ సేవానికి అబ్బుల్ హసన్ తానీషా ప్రభువు గోపన్నను గొల్కొండలో ఖయిదు చేయడం, శ్రీరాముడు తానీషాకలలోకవిపించి ఆ సొమ్ము చెల్లించినందున ప్రభువు గోపన్ననువిడుదల చేయటం అందరికీ తెలిసిన ఇతిహాసం. భద్రాద్రి దేవాలయానికి గోల్కొండ నవాబులు హైదరాబాదు నవాబులు పెద్ద పెద్ద మొత్తాలు విరాళంగా యవ్వడాన్నిబట్టి యీ యితిహాసం యదార్థమనే భావించబడుతున్నది.

కబీర్‌వంటి మహామ్మదీయ యోగులు యీ దేవాలయాన్ని సందర్శించారు.

ఇటువంటి మహోత్కృష్ట గతచరిత్ర, పవిత్రత, దతిహాసిక విశిష్టత, పౌరాణిక ప్రాముఖ్యత గలిగి ఉన్నందువేతనే భద్రాచలం భారతావనిలోని పవిత్ర స్థలాలలోఒకటయింది. సందర్శించి పంచత్సరాలుగా దేశం నలుమూలల నుండి యిక్కడికి వేలాదిగా యాత్రికులు ప్రతియేటావస్తున్నారు. భద్రాచలంఒకమారుమూల ఉన్నప్పటికీ, యిక్కడకు చేరటం కష్టతరం అయినప్పటికీ యీ యాత్రికుల ప్రవాహానికి ఆటంకం కలగటం లేదు.

శ్రీరామనవమి దినాన ప్రతియేడూ జరిగే సీతారామకళ్యాణాన్ని సందర్శించేందుకు వేలాదిగా యాత్రికులు యిక్కడికివస్తుంటారు. అదే పెద్ద ఉత్సవం. 1957 లో అట్టి ఉత్సవంలో పాల్గొనటానికి ఏప్రిల్ 10 వ తేదీన యాత్రికులు పడవల పై గోదావరి దాటుచుండగా ఘోరమైన ప్రమాదం సంభవించి 203 మంది అసువులు బాసారు. అటు తర్వాతనే గోదావరిపై యీ వంతెన నిర్మించాలని ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది.

ఈ వంతెన యీ ప్రాంతానికి అత్యంత ముఖ్యమని వేరే చెప్పనవసరం లేదు. 1500 చదరపుమైళ్ళు విస్తీర్ణంతో 130000 మంది జనాభాతో వున్న భద్రాచలం ఒక ఏజన్సీ ప్రాంతం. ఇక్కడ భాగ్యవంతులైన అడవులు గుప్తంగావున్న లోపలా విశేషంగా వున్నాయి. ఇక్కడ ఉత్పత్తి అయిన సరుకులు లభిత క్రమంలో పట్టణాలకు చేరుస్తారు. రవాణా సౌకర్యాలు సరిగా లేనందున ప్రభుత్వం యిక్కడ అడవులు జరుపుతున్నదనీ ఆర్థిక సాంస్కృతిక అభివృద్ధి కార్యక్రమాలు ఆటవిక ప్రజలు లాభదాయకం కావటం లేదు.

తూర్పు కనుమలను ఆనుకొనివున్న 45 వేల చదరపుమైళ్ళు విస్తీర్ణంగల యీ ప్రాంతం మధ్యప్రదేశ్ ఒరిస్సా రాష్ట్రాలను ఆనుకొని వున్నప్పటికీ ఆ రాష్ట్రాలతో సరియైన కమ్యూనికేషన్లు సంబంధాలు లేవు.

ఈ ప్రాంతంలో జనిద్యుచ్ఛక్తి పిర్యాట్లు విరివిగా చురుకుగా కొనసాగుతున్నాయి.

ఈ ప్రాంతంతో సులభంగా సంబంధాలు ఏర్పరుచుకోవటం యిప్పుడు నిర్మించబడిన యీ వంతెనవల్ల వీలయింది. ఆంధ్ర రాజధాని నుండి ఉత్తర జిల్లాలకు యీ వంతెన వల్ల ప్రయాణంలో ఎంతోదూరం, శ్రమ తప్పిపోయాయి. మూడు రాష్ట్రాల కలయిక స్థానంలో యీ వంతెన నిర్మించబడటంచేత రాష్ట్రాల మధ్య సంబంధాలు ఎక్కువ అగటం, కమ్యూనికేషన్లు పెంపొందటం, వేగంతో పాల్గొన్నారు.

యీప్రాంతానికి యితోధిక ఆర్థిక, సాంస్కృతిక సహాయం లభించటం జరుగుతుంది.

మధ్యప్రదేశ్‌లోని దక్షిణ బస్టర్‌లోని బైలదిల్లా పర్వతప్రాంతంలోవున్న ఇనుప నిక్షేపం దేశంలోని అతిపెద్ద గనులలో ఒకటి. ఆంధ్రప్రదేశ్‌లోని బొగ్గుపారిశ్రామిక కేంద్రమైన కొత్తగూడానికి బైలదిల్లా ప్రాంతానికి ఒక రైలు మార్గం వేయాలని డి. బి. కె. రైల్వే ప్రాజెక్టు నిశ్చయించింది. భద్రాచలం వంతెనకు కొంచెం ఎగువగా ఒక రైలువంతెనను నిర్మించాలనిగూడ రైల్వే నిశ్చయించింది. తద్వారా భద్రాచలం వంతెన మూడు రాష్ట్రాలను కలపటమేకాక, రైల్వేశాఖకు దేశ ఆర్థిక భజానాకు కొంత డబ్బు పొదుపు చేయటంలో తోడ్పడుతుంది.

భద్రాచలంనుండి మారేడుమల్లి ప్రాంతానికి యిప్పటికే ఒక రహదారి నిర్మించటం జరిగింది. ఈ దారి పాపికొండల మధ్యగా తీరప్రాంతపు జిల్లాలను ఏజెన్సీ ప్రాంతానికి కలుపుతూ వున్నది. ఇది అంతర్రాష్ట్రీయ రహదారిగా గుర్తించటం జరిగింది. ఈ ప్రాంతంగుండా కాకినాడనుండి బొంబాయికి ఒక రహదారి నిర్మించడం కొంత శ్రమతో సుసాధ్యమే.

భద్రాచలం వంతెన స్థలాన్ని చీఫ్ యింజనీరుల బృందం పరిశీలించి నిర్ణయించింది. ఈ వంతెనకై కెండర్లను పిలువగా బొంబాయికి చెందిన పటేల్ ఇంజనీరింగు సంస్థ సమర్పించిన కెండరు అతిక్కువ మొత్తానికి రావటంచేత, వారు సూచించిన డిజైనులోనే యీ వంతెన నిర్మాణం వారికి అప్పచెప్పటం జరిగింది.

ఐ. ఆర్. సి. క్లాస్ "ఎ. ఎ." సింగిల్ లేన్ లోడింగ్, ఐ. ఆర్. సి. క్లాస్ "ఎ" డబుల్ లేన్ లోడింగ్‌లు రెండిటికి అనుగుణంగా ఈ వంతెన రూపొందించటం జరిగింది. రోడ్డు వెడల్పు 24 అడుగులు. పాదచారులకొరకు అంటబార్గాలు ఏర్పాటు చేయబడ్డాయి. 26.27 లక్షల క్యూసెక్కుల గరిష్ట పరిమితివరకూ వరదనీరు వెళ్ళేందుకు వీలుగా తూములను రూపొందించారు. 1953 ఆగస్టుమాసంలో వచ్చిన అత్యధిక వరదమట్టం 179.50ని ఈ సందర్భంలో దృష్టిలో ఉంచుకొనడం జరిగింది. తూముల గుండా వెళ్లే ప్రవాహవేగం సెకండుకు 13.4 అడుగుల వరకు ఉండవచ్చునని అంచనా. నది ఒడ్డుభాగం విస్తృతమైన నివాసప్రాంతాలు ముంపుకు లోనయ్యే ప్రమాదం ఉంది. ఈ ప్రాంతాలలో సహాయకచర్యలకు పూనుకోవాలి. అందువల్ల పడవలు వెళ్లే పడుపాయాలు కూడా కల్పించబడ్డాయి. ఈ ఒడ్డునుంచి ఆ ఒడ్డుకు 37 స్తంభాలు ఉన్నాయి. ఒక స్తంభానికి మరొక స్తంభానికి మధ్య దూరం 106 అడుగుల 6 అంగుళాలు. ఈ ప్రాంతంలో నదీగర్భం రాళ్లతోనూ, ఇసుకతోనూ నిండి ఉన్నందున కంబాలను రాళ్లలోకి దింపి, వంతెనకు అవసరమైన పునాదిని పైభాగంలోనే వేశారు. ఈనేలకు బరువును అవగలిగేశక్తి ఏపాటి ఉన్నదో పరీక్షించి తెలుసుకున్నమీదటే పునాదులు వేశారు.

వంతెన నిర్మాణంలో అనుసరించిన కొన్ని పద్ధతులవల్ల చాలా ఆదా జరిగింది. వంతెన మీదుగా 33 కె. వి. హైటెన్షన్ విద్యుత్ లైన్లు, టెలిగ్రాఫ్ తీగలు వేయడానికి, రోడ్డు మధ్యన ఒక టెలిఫోన్ కేబుల్‌ను ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించారు.

వంతెన ఎడమకొన వెంకటాపురం రోడ్డుతోనూ, కుడికొన బూరగంపాడు—ఏలూరు నగరం రోడ్డుతోను కలుస్తుంది.

వంతెన నిర్మాణంలో 6500 యూనిట్ల కాంక్రీటు, 155 టన్నుల హెచ్. టి. ఉక్కు, 1450 టన్నుల మైల్డ్‌స్టీల్, 7200 టన్నుల సిమెంటు ఉపయోగించుకొనటం జరిగింది. వంతెన నిర్మాణానికి రు. 70 లక్షలు ఖర్చుఅయింది. ఇందులో భారత ప్రభుత్వం, కేంద్ర రోడ్లనిధి నుంచి రు. 20 లక్షలు మంజూరు చేసింది. నిర్మాణం పూర్తికావడానికి 41 నెల మాసాలు పట్టింది. పని ఉద్యోగంగా ఉన్నప్పుడు రోజూరు వెయ్యి మంది కార్మికులు పనిచేశారు.

కార్మిక సంఘాల విధానాల్లో సర్దుబాట్లు

—సంజీవయ్య సూచన

న్యూఢిల్లీ, జూలై 12:

ఆత్యధిక ఉద్యోగవంతులు కల్గించే వ్యవస్థగా ప్రభుత్వ రంగం రూపొందుతూ, ప్రణాళికాబద్ధంగా దేశ ఆర్థికాభివృద్ధి జరుగుతున్న తరుణంలో కార్మిక సంఘాల పాత విధానాలలో పెద్దపెట్టున సర్దుబాట్లు అవసరం ఔతాయని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య అన్నారు.

ఇండియన్ ఆయిల్ పనివారల సంఘ వార్షికోత్సవ సభను నిన్న యిక్కడ శ్రీ సంజీవయ్య ప్రారంభిస్తూ పైవిధంగా అన్నారు.

పురాతన పోరాట విధానం ప్రస్తుత పరిస్థితులలో ఎంతమాత్రం పనికిరాదని ఆయన అన్నారు.

యజమానులు, కార్మికులు ఉభయులూ పరస్పర హక్కులను గౌరవించుకొనడంవల్ల, ఇరువురి మధ్య మంచి సంబంధాలు ఏర్పాటు చేసికొని, ఉత్పత్తి పెంపులో సహకరించుకొనడంవల్ల తమ తమ ప్రయోజనాలనే కాదుండా, జాతీయ ప్రయోజనాలను కూడా సాధించగల రన్నారు.

"పారిశ్రామికాభివృద్ధిని అధికంగా ప్రయివేట్‌రంగానికి విడనిపెట్టి స్వేచ్ఛాయుత ఆర్థిక విధానంలో, పెట్టుబడిదారుల శక్తిని ఎదుర్కొనేందుకు కార్మికులు సహజంగా తమ శక్తిని కూడగట్టుకొంటారు. ప్రపంచం అంతా కార్మిక సంఘాల విధానం యించుమించు యీరీతిగానే ఉంది. కాని ప్రజాస్వామ్యంలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి మూలకార్యాన్ని మార్చివేసింది. ఈ విధానంలో కార్మికుల బాధ్యత హెచ్చు" అన్నారు శ్రీ సంజీవయ్య.

అయితే కార్మిక సంఘాలు తమ పోరాటాన్ని విడనాడాలనీ, తమ సభ్యుల హక్కుల రక్షణతో మెత్తగా వ్యవహరించాలనీ దీని అర్థం కాదనీ, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి దృష్ట్యా కార్మిక సంఘాలు ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలలోని పరిశ్రమలు పనిచేసేతీరును కనిపెట్టి ఉంచాలన్నారు.

పారిశ్రామికాభివృద్ధిని సాధించినప్పటికీ, దేశంలో పనిపాటలు చేసేవారికి ఎంతో మందికి ఉపాధి లభ్యం కాలేదనీ, యీ విషయాన్ని పనులలో ఉన్నవారు గుర్తుంచుకోవాలనీ ఆయన అన్నారు.

ఎక్కువ పెట్టుబడులకు పనులు లభ్యమయినప్పుడే దేశంలోని లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం కాగలదనీ, ఈ పనులను చేకూర్చేవాటిలో ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలు ఒకటనీ శ్రీ సంజీవయ్య అన్నారు. కార్మికులు లభిత వేతనాలు కోరే సమయంలో— నిరుద్యోగుల అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలనీ, వారికి ఉపాధులు కల్పించే నిధులలో కొంతభాగాన్ని సమకూర్చవలసినది కార్మికులేనని ఆయన చెప్పారు.

—:o:—

షిల్లాంగ్, జూలై 12: ముగ్గురు సభ్యులు గల నాగాభూమి శాంతిసాధన సంఘం ఇటీవల సమావేశమైనది. ముగ్గురు సభ్యులు గ్రీయుతులు బి. పి. జిలిపో, జయప్రకాశ్‌నారాయణ, రెవరెండ్ నైకెర్ పాక్కిటేలు సమావేశంలో పాల్గొన్నారు.

రాజధానికి బియ్యం

పశ్చిమగోదావరినుండి ఈనెలలో 2323 టన్నులు సరఫరా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 12: ఎస్సెస్సీ గోదావరి జిల్లా నుంచి హైదరాబాద్‌కు ఈ నెలలో 2323 టన్నుల బంగారు తీగెల రకం బియ్యం పస్తాయి. ఖమ్మం మెట్‌కు 1035 టన్నులు, వరంగల్లుకు 2116 టన్నులగరికె సన్నాలు రకం బియ్యం కూడా రానున్నాయి.

మద్రాసు రాష్ట్రానికి పశ్చిమ గోదావరి జిల్లా నుండి 7245 టన్నుల బియ్యం వెళ్తాయి. వీటిలో పచ్చిబియ్యం సేలం, కోయంబత్తూరులకు వెళ్తాయి. అయితే మహారాష్ట్రకు మాత్రం 5666 టన్నులు (అంతా బంగారు తీగల జమే) వెళ్తాయి. కేరళకు దాన్యా, గరికె ఉప్పుడు బియ్యాన్ని 10,350 టన్నులను సరఫరా చేయడం జరుగుతుంది. మైసూరుకు 9390 టన్నుల బియ్యం రవాణా అవుతాయి. వీటిలో కొంత వరకూ బంగారు తీగెల రకం ఉంటుంది.

పశ్చిమ గోదావరి జిల్లాలో అక్కుళ్ళు రకం బియ్యం లభ్యం కావటంలేదు. తూర్పు గోదావరి, కృష్ణా జిల్లాల నుండి సరఫరాలు సాధ్యం కాక పోవచ్చు. డిసెంబరు వరకు పశ్చిమ గోదావరి అక్కుళ్ళు రకం బియ్యం కోసం నర్సాపురం, భీమవరం, ఏలూరు తాలూకాలపై ఆధారపడవ వలసి ఉంది.

గుంటూరు జిల్లా బియ్యం మిలర్ల సంఘం

నూతన కార్యవర్గం ఏర్పాటు

గుంటూరు, జూలై 10—గుంటూరు జిల్లా బియ్యం యజమానుల సంఘం సర్వ సభ్య సమావేశం ఇటీవల శ్రీ వల్లూరి సాంబశివరావు అధ్యక్షతను జరిగింది. నూతన సంవత్సరమునకు ఈ క్రింద కార్యవర్గమును ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షుడు: శ్రీ వావా బుల్లెయ్య, ఉపాధ్యక్షుడు: శ్రీ తుమ్మల చిన చెంచయ్య, కార్యదర్శి: శ్రీ కె. రోశయ్య, సహాయ కార్యదర్శి: శ్రీ సంకా శ్రీరాములు, కోశాధికారి: శ్రీ అన్నాబత్తుని సత్యనారాయణ, సభ్యులు: శ్రీయుతులుమువ్వల రామకోటి, గుగ్గిలం సుబ్బారావు, కొమ్మినేని అంకులు, మాచర్ల బసవరాజు, కొత్తూరి రంగనాయకులు, బి. జి. అక్కిభోట్లు, బి. వెంకటరావు, నంబూరు బసవ సుబ్రహ్మణ్యం, కొత్తపల్లి భుజంగరావు, ఎం. ఎల్. వి. గోపాలకృష్ణ ఆర్య, కొడాలి వాగేశ్వరరావు, కొల్లి రంగారావు, టి. వి. గుప్త, మేకా ఆంజనేయులు, తెల్లకుల కోటీశ్వరరావు, మాటూరు వెంకట సుబ్బారావు.

** దినఫలం **

నూతన వ్యవహారాలకు: జూలై 13 మంగళవారం తిథి మంచిది కాదు. రాత్రి గం. 8—27 వరకు నక్షత్రం మంచిది కాదు. తరువాత మంచిది. 14 బుధవారం మంచిది. ప్రయాణాలకు: జూలై 13 మంగళవారం తిథి మంచిదికాదు. రాత్రి గం. 8—27 వరకు నక్షత్రం మంచిదికాదు. (మిత్రయోగం మంచిది) తరువాత సామాన్యం (హానియోగం మంచిది) 14 బుధవారం తిథి మంచిది. నక్షత్రం సామాన్యం (నక్షయోగం మంచిదికాదు) (వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను)

13-7-1965 మంగళ వారం

శ్రీ సం 1887 ఆషాఢమాసం 22]

మేషం

వ్యాపారంలో ఇదివరకు యేవో కారణాల వలన ఆగిపోయిన వ్యవహారాలను పూర్తి చేయ గలరు. వృత్తిలో నూతనాపజాశాలు లభించ గలవు. అలంకార వస్తువులు కొంటారు. భరణి నక్షత్ర జాతకులకు మాత్రం అనుకూలంగా ఉండక పోవచ్చును.

వృషభం

ఈ దినం కూడా అనుకూలంగా ఉంటుందని ఆశించడానికి అవకాశం లేదు. ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి వదిలి వేయడం మంచిది. సాహసములో కూడిన వ్యవహారాల్లో నష్టం రావచ్చును. మృగశిర నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

ఏ వ్యవహారంలోను ఆరంభంలో కనుపించిన అనుకూలత అఖరు వరకు నిలవదు. కాబట్టి వృత్తి వ్యాపారాల్లో సామాన్యమైన ఫలితంతో సంతృప్తి పొందడం మంచిది. పుణ్యకార్యాలు చేస్తారు. కళాకారులకు యోగవంతమైన సమయం. ఆర్ద్ర నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

కర్కాటకం

మీ స్వంత పనులు సులువుగానే చేరవేరినా ఇతరుల నిమిత్తం కొంచెం శ్రమ కలుగుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందకపోవడం వలన ఇబ్బంది కలుగుతుంది. సాంఘిక వ్యవహారాలు అంత బాగా ఉండవు. ఆశ్లేష నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

సింహం

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారం కంటే మీరు స్వంతంగా చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మీరు మొగమాటాలకు లొంగక పోవడం వలన మున్ముందు ఇబ్బంది కలుగుతుంది. ప్రయాణాలు కొంచెం శ్రమ మీద ఫలిస్తాయి. పుబ్బా నక్షత్ర జాతకులకు మాత్రం అంత అనుకూలంగా ఉండదు.

కన్య

వృత్తి వ్యాపారాల్లో ఆదాయం కంటే అడాపుడి అధికంగా ఉంటుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలకు ఇదివరకు యేర్పడిన అవరోధాలు తొలగి పోతాయి. ఉద్యోగంలో మీ పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. బంధువులకు సహాయం చేస్తారు. చిత్తా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తుల

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగడం వలన ఆదాయం బాగా ఉంటుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాల్లో మీకు కొంత మంది మిత్రుల సహకారం లభిస్తుంది. సంతోష కరమైన వార్తలను వింటారు. స్వాతి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

వృశ్చికం

ఆర్థికంగా మీ స్వంత వ్యవహారాలు బాగానే ఉంటాయి కాని ఇతరుల నిమిత్తం శ్రమ పొందవలసి వస్తుంది. ఉద్యోగంలో మీ పరిస్థితి బాగానే ఉంటుంది. కుటుంబ కార్యక్రమాలు మార్పులతో నెరవేరతాయి. శుభ మీయాంగా వ్యయం జరుగుతుంది. ఆనూరాధా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

ధనుస్సు

ఆదాయం మాట ఎల్లా ఉన్నా, వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకున్నట్లుగా జరిగి పోవడం వలన ఈ దినం సంతృప్తికరంగానే ఉంటుంది. రాజకీయ వ్యవహారాల్లో ప్రతికక్షుల సంతకలనం అధికం కాగలదు. పూర్వాషాఢా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మకరం

ఈ దినం కూడా అనుకూలంగా ఉంటుందని ఆశించడానికి అవకాశం లేదు. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో నష్టం రాగల సూచనలు ఉన్నాయి. నూతన వ్యవహారాలు ప్రారంభించడానికి ఇది సమయం కాదు. ధనిష్ట నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కుంభం

వృత్తి వ్యాపారాల్లో మీరు చేయవలసిన ముఖ్యమైన పనులు ఈ దినం పూర్తి చేయడం మంచిది. వృత్తిలో మీ పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. స్థిరాస్తి వ్యవహారాలు మాత్రం అంత బాగా ఉండవు. విలువైన వస్తువులు కొంటారు. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మీనం

వృత్తి వ్యాపారాల్లో మీ అభిప్రాయాలకు తగిన అవకాశాలు లభించడం వలన ఆదాయం బాగా ఉంటుంది. వ్యాపారం భారీ ఎత్తున చేయడం వలన ఆర్

వ్యాపారులు బాధ్యత గుర్తించాలి: అశోక్ మెహతా

న్యూఢిల్లీ, జూలై 11:

ప్రజలపట్ల, ప్రభుత్వంపట్ల గల తమ బాధ్యతలను గుర్తెరిగి నిర్వర్తించకపోతే తమ వ్యాపారం కూడా వృద్ధిలోకి రాదని, అహారధాన్య వర్తకులను, ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా హెచ్చరించారు.

అఖిల భారత అహార ధాన్యాల వర్తకుల సంఘాల యొక్క 7 వ మహాసభలు తుది నిర్ణయంలో మాట్లాడుతూ శ్రీ అశోక్ మెహతా అంకా యిలా అన్నారు:

"వర్తకులు మారుతున్న పరిస్థితులు కనుగుణంగా మారకుండా, కేవలం లాభాలు చేసుకోవడంలోనే మునిగివుంటే, ఏ ప్రభుత్వమూ, కూడా వారికి తగ్గదు. అలా ఎంతమాత్రమూ లొంగరాదుకూడా."

"కొంతమంది మంత్రులు వ్యాపారులు తమ వైఖరి యింతమాత్రం మార్చుకోవడం, ప్రభుత్వంతో ఎంతమాత్రమూ సహకరించడం లేదని అంటున్నారు. కాని అలా చేయడంద్వారా వ్యాపారులు తమకు, ప్రభుత్వానికీ, ప్రజలకూ కూడా ఉపకారులు కాకుండాపోతారు" అని శ్రీ మెహతా హెచ్చరించారు.

వ్యాపారులు, ప్రస్తుత విపత్కర తిండి సంజలస్థితిని దృష్టిలో పెట్టుకుని, తమ కష్టనష్టాలు తెలియజేసుకోవాలిత్పు, మొండి వైఖరి అవలంబించ తగదు.

"రామన్న పది సంవత్సరాల వరకూ దేశం ఒక పరీక్షాసమయంలో వుంటున్నట్లు లెక్క. కేవలం ఒక్క వర్తకులేకాదు, ప్రతి ఒక్క వ్యక్తీ కూడా, అతను ఏ రంగంలోవున్నాసరే, దేశభక్తి కలవాడై, దేశాన్ని రూపొందించడంలో కృషిచేయాలి."

"అవసరమైతే వాణిజ్యకారులు త్యాగాలకు సిద్ధమవ్వాలి."

"జాతీయ జీవనం నేడు అత్యంత ప్రమాదభూయిష్టమైన కాలంగుండా నడుస్తున్నది.

ఈ తరుణంలో మన యెదుట రెండే లక్ష్యాలు వున్నాయి. ఒకటి దేశ ప్రగతి మార్గంలో తోడ్పాటు యివ్వడం. రెండు తత్ విపరీతంగా దేశభవిష్యత్తుకు అడ్డుపడటం. ఏదో ఒకటి ఎన్నుకోవాలి. ఏది ఎన్నుకోవాలో వేరే చెప్పనక్కరలేదుకూడా."

శ్రీ మెహతా స్వాతంత్ర్యం రాకముందు దేశప్రగతి కదలక మెదలక స్తబ్దంగా వుండిపోయిందని యీ సందర్భంలో పేర్కొన్నారు. కాని స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రణాళికాయుతమైన ప్రగతి స్పష్టంగా కనపడుతున్నది.

దేశంలో పరిశ్రమలకు విదేశ సహాయార్థం ఎగబడడాన్ని శ్రీ మెహతా నిరసించారు. కేవలం దిగుమతుంమీద ఆధారపడటం అర్థంలేనిది. దేశంలోనే మనకు కావలసిన వస్తువులను ఉత్పత్తి చేయడం చాలా అవసరం.

పోతే ప్రజలు పన్నులపట్ల వ్యతిరేకత, పెరుగుపట్ల అశ్రద్ధ చూపుతే పెద్ద పథకాలకు పెట్టుబడి రాకపోగా వస్తూత్పత్తి తగ్గి, దేశంలో దద్యోల్బణం యేర్పడిపోతుంది.

శ్రీ మెహతా ఉద్దేశంలో రానున్న పది సంవత్సరాలు ధరలమీద ఒత్తిడి తీవ్రంగా వుంటుంది. ప్రతి ఏటా పెట్టుబడి పెరుగుతున్నది. విద్యుచ్ఛక్తి వ్యవసాయ పథకాల మీదనే దేశం 5 వేల కోట్ల ఖర్చు చేయవలసి వుంటుంది.

"ఇట్టిస్థితిలో, ధరలు పడటం జరుగదు. ఏ ప్రభుత్వం కూడా, వ్యాపారులు తమ పాత్రను బాధ్యతను నిర్వహించకపోవడం సహించదు. పోతే యిప్పటి పథకాల ప్రయోజనాలకై, అది సంప్రదమై ఫలితం పొందేటందుకై ప్రజలు మరొక 5, 10 సం.లు వోపిక పట్టాలి." అని ఆయన అన్నారు,

భారత రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ జూలై ఎనిమిదవ తేదీన హైదరాబాద్‌లో భారతీయ విద్యాభవన్ ఆంధ్రప్రదేశ్ విభాగానికి, జ్యోతిని వెలిగించడం ద్వారా, ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జూలై 12: శ్రీ. జయ ప్రకాశ్‌రాం అండ్ కంపెనీ, ఉస్మాన్‌గంజ్' హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	69—74
2. పచ్చ జొన్నలు	62—64
3. పచ్చ జొన్నలు	85—119
4. సమపు	85—90
5. కందులు	74—76
6. ఎర్రకందులు (చిన్నవి)	85—92
7. పెసలు	58—65
8. మినుములు	
9. లంకలు	
10. శనగలు	116—118
11. ఉలవలు	58- 61
12. బొబ్బర్లు	32—40
13. మిర్చి	160 200
14. చింతపండు	150 205
15. ఉల్లిగడ్డ	14 18
16. గోధుమలు	112—120
17. ఎర్ర గోధుమలు	90—95
18. పుక్క గోధుమలు	102 - 104
19. కుసుమలు	70—77
20. నువ్వులు	140—185
21. ఇలాతి పలుకు చిన్నది.	110—120
22. ఇలాతిపలుకు పెద్దది	150—154
23. ఆముదాలు	86 88
24. ప్రతి గింజలు	50 -54
25. మంచినూనె	
26. పెద్ద కుండినవ్వు	118 122
27. చిన్న కుండి నవ్వు	100 107
28. నువ్వప్పు	83—89
29. పెసరప్పు	115 - 120
30. శనగప్పు	128—138
31. సీతిశనగప్పు	112—113
32. లంకనప్పు	
33. ధనియాలు	150 - 165
34. ఇలాతికాయ	73—75

వెండి మార్కెట్

హైదరాబాద్ జూలై 12 సముద్రాల రాఘవులుగారి వంద్యయ్య, వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాద్. ఫోన్ నెంబర్ 43080.

1. వెండి 1 కిలో గాము రు.	288 00
2. వెండి 10 గాముల రు.	2.95

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు జూలై 12:

వెండి కిలో గ్రాం రు	301—00
వెండి విల్లరధం 10 గ్రాముల రు	3—10

వేరుశెనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద విల్లరగా 100కిలో గాముల రేటు రు. 252 262

వేరుశెనగకాయలు

బోల్డ్ 80 కిలోగాముల మనీరియర్ కొడై నటాల్ రు. 108 00

ఆముదం

100 కిలో గాముల

తిరువన్నూరు	రు. 192—00

కొబ్బరినూనె

కోచిన్ ఎం. ఎస్.	రు. 77—00
ఆలోవ	రు. 76 —00
రాజా	రు. 76—00

వేరుశెనగపిండి

72 కిలో బస్తా	రు. 35—00

పేతాల స్నేహితులకు....

లండన్, జూలై 11: ప్రేతాత్మలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉన్నానని సంతృప్తి కరంగా ఋజువు చేసిన వ్యక్తికి బ్రిటిష్ ఆత్మ విషయ పరిశోధనా సంస్థలోని ఇద్దరు సభ్యులు బహుమతి ప్రకటించారు.

ఈ బహుమతి విలువ 13 వేల రూపాయలకు సమానం.

ప్రేతాత్మతో సంబంధం ఉన్నట్లు ఈ పోటీలో ఋజువు చేసిన మొదటి వ్యక్తికి ఈ బహుమతి ఇవ్వటం జరుగుతుంది.

అభ్యర్థులు, సంస్థ వారు సంయుక్తంగా అంగీకరించిన విధంగానే ఈ పరీక్షలు జరుగుతాయి. అభ్యర్థులకు న్యాయం కలిగించేందుకు ఏదో ఒక పరీక్షలో కలిగే ఫలితాలను ఆధారం చేసుకొనే ఈ బహుమతి విషయంలో నిర్ణయాలు చేయటం జరుగదు. అభ్యర్థుల అనుమతి లేనిదే ఈ పరీక్షలో పాల్గొన్న వారి పేర్లు ప్రకటించటం జరుగదు.

భూతాలు ఉన్నాయని నమ్మేవారు తాము ప్రేతాత్మలతో సంబంధాలు కలిగి ఉన్నామని ప్రకటించినప్పటికీ, ఇంత వరకు ఎవరినీ నిర్ణీత పద్ధతులలో పరీక్షించ లేదు.

కచ్ ప్రాంతంలో పాకిస్తాన్ గస్తీ

వాజ్‌పేయీ విమర్శ

జబల్పూర్, జూలై 11: భారతీయ జనసంఘ జాతీయ కార్యవర్గం రెండు రోజుల సమావేశం నేటితో పూర్తయింది. అయితే యీ సమావేశంలో ఎజెండాను పూర్తి చేయలేకపోయారు.

భాషాసమస్య, కచ్‌కాల్వుల విరమణ ఒప్పందం, చతుర్థ ప్రణాళికపై తీర్మానాలను కార్యవర్గం ఖరారు చేయలేక పోయిందని పార్టీ కార్యదర్శి శ్రీ దీన్‌దయాల్ ఉపాధ్యాయ చెప్పారు.

పార్టీ ఎన్నికల విధానాన్ని పరిశీలించేందుకు పార్లమెంటరీబోర్డు త్వరలోనే సమావేశం అవుతుందని ఆయన అన్నారు.

కచ్‌బాడవలో దింగ్— దురాయ్ ప్రాంతాన్ని గత జనవరి 1 వ తేదీకి ముందు పాకిస్థాన్ సైన్యాలు గస్తీ కాస్తున్నాయని భారత ప్రభుత్వం ఇంతవరకూ పార్లమెంటుకు తెలియజేయలేదనీ, ఈ ప్రాంతంలో పాకిస్తాన్ గస్తీకి ఒప్పందంలో ఏ ప్రాతిపదికపై ప్రభుత్వం అంగీకరించిందో తెలపాలని పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఎ. బి. వాజ్‌పేయీ వేటి సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

ఈ సంవత్సరం గోధుమ పంట బాగా ఉన్నా, ధరలు యింకా పెరుగుతున్నాయనీ, దీనిపై మార్కెట్‌లో కనిపించడం లేదనీ అన్నారు. సరియైన చర్యలు తీసికోవిపక్షంలో వర్షాకాలంలో పరిస్థితి మరింత అధ్వాన్నం కాగలదన్నారు.

నెహ్రూ పోమీలను అమలు చేసే పేరుతో అధికార భాషా చట్టానికి సవరణలు చేయడం తగదన్నారు.

—:o:—

అమరావతి, (మహారాష్ట్ర), జూలై 12: ఆచార్యవినోబాభావే నిన్న అమరావతి జిల్లాలో భూదానయాత్ర ప్రారంభించారు. ఈ జిల్లాలో ఆయన మూడు రోజులు పర్యటిస్తారు.

సమస్యల పరిష్కారంలో దేశ శ్రేయస్సుకే ప్రాధాన్యం

—ప్రధాని శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 11:

దేశ శ్రేయస్సుకే ప్రాధాన్యతయిచ్చి ప్రతి విషయాన్ని అలోచించాలనీ, ఆదరించాలనీ, విడివిడిగా రాష్ట్రాలు సాధించే అభివృద్ధి దేశాభివృద్ధితో ముడిపడివున్నదనే విషయం మరువరాదనీ ప్రధాని శ్రీ శాస్త్రి అన్నారు.

లాలా అజపతిరాయ్ శతజయంత్యుత్సవాల ఆమోదించాలి.

ఉక్కుకర్మాగారం లేదా మరే కర్మాగారం ఏర్పాటు చేయటంలోనూ, వీటిపారుదల సౌకర్యాలు పొందటం మొదలైనవాటిలో రాష్ట్రాల మధ్య విభేదాలు రావచ్చు. అయితే యిటువంటి సమస్యలు పరిష్కరించటంలో దేశశ్రేయస్సే ప్రధానాంశం కావాలి.

తీరిక సమయాలలో దేశంలో ఒకప్రాంతం ప్రజలు యితర ప్రాంతాలకు విరివిగా వెడుతుండటంచేత దేశసమైక్యతకు తోడ్పడినట్లవుతుందని ప్రధాని అన్నారు.

భారతదేశం ప్రజాస్వామ్య సామ్యవాద సమాజ స్థాపనకే కట్టుబడి వుండటంచేత బయటి ప్రపంచంలో మనదేశానికి ఎంతో గౌరవం కలదని ప్రధాని అన్నారు. ప్రజాస్వామ్యంవలన దేశసమైక్యతకు భంగకరంగా కొన్నిఘట్టాలు కొన్ని సమయాలలో పనిచేయటానికి వీలుకలిగి వుండవచ్చు. దేశంలో సైనిక పరిపాలన రావాలని కొందరు అప్పుడప్పుడూ భావిస్తున్నారుకూడా. అయితే అందరూ ఒక విషయం గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్యపద్ధతులద్వారానే అభివృద్ధి సాధించాలని భారతదేశం నిర్ణయించుకొన్నది. వ్యక్తిస్వాతంత్ర్యం, స్వేచ్ఛ అమూల్యమైనవని భావించటంచేతనే యీ నిర్ణయం తీసుకొనటం జరిగింది. ఈ స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను నాశనం చేయటం ఎవరికీ మంచిదికాదు.

లాలా అజపతిరాయ్‌కి ప్రధాని జోహార్లు అర్పిస్తూ తాము ఆయనతో కొంతకాలం కలిసి మెలిసి పనిచేశామని, లాలాజీ త్యాగం దేశాభిమానం అందరికీ మార్గదర్శకం కావాలని అన్నారు.

—:o:—

వియత్నాం నుంచి అమెరికా సేన తొలగాలి

ప్రపంచ శాంతి సభలో భారత్ ప్రతినిధి విజ్ఞప్తి

హెల్సింకి, జూలై 11—వియత్నాం ప్రజలు విదేశీ జోక్యం లేకుండా తమ భవిష్యత్తునిక తామే నిర్ణయించుకోవడానికి వీలు కల్పించేందుకై అమెరికా సేనలు వైదొలగాలని ప్రపంచ శాంతి సభలో భారత ప్రతినిధి వర్గం నేడు విజ్ఞప్తి చేసింది.

ప్రపంచాన్ని "కమ్యూనిజం" బారినుంచి రక్షించడానికే తాము వియత్నాంపై దురాక్రమణ, రాక్షస కృత్యాలు జరుపుతున్నామంటున్న అమెరికన్ సామ్రాజ్యవాదుం నిర్లజ్జకరమైన వాదనను మేము ఖండిస్తున్నాము. అని భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ కె. డి. మాలవీయ ప్రకటించగా సభలో హర్షధ్వానాలు చెలరేగాయి.

వియత్నాంలో తమ ప్రభుత్వం జరుపుతున్న చర్యలపట్ల నిరసన ప్రదర్శనలు జరుపుతున్న అమెరికన్ పౌరోహిత ప్రజానీకానికి ఆయన జోహార్లు అర్పించినప్పుడు కూడా సభలో హర్షధ్వానాలు చెలరేగాయి.

దక్షిణ అమెరికాలో సహా అన్ని దేశాలలో విదేశీ సైనిక స్థావరాలను, సేనలను ఉపసంహరించడం జరగాలని శ్రీ మాలవీయ అన్నారు.

ఉత్తర వియత్నాంలో

'రష్యా రాకెట్ స్థావరాలపై దాడిచేసే ఉద్దేశం లేదు'

అమెరికా విదేశాంగశాఖ మంత్రి ప్రకటన

వాషింగ్టన్, జూలై 12:

హనోయ్ చుట్టుపట్ల సోవియెట్ యూనియన్ ఇటీవల నెలకొల్పినట్లు చెప్పబడుతున్న రాకెట్ స్థావరాలపై దాడి చేయాలన్న తలంపు తమకు ప్రస్తుతానికి లేదని అమెరికా విదేశాంగ శాఖామంత్రి శ్రీ డీన్ రస్క్ నిన్న ప్రకటించారు

ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో శ్రీ రస్క్ ప్రసంగిస్తూ, ప్రస్తుత పరిస్థితిలో ఆ రాకెట్ స్థావరాలతో మేమీ లేక పోడమే దానికి కారణమని అన్నారు. బహుశా హనోయ్ లక్ష్యణకోసమే దాని చుట్టుపట్ల ప్రాంతాలలో రాకెట్లను అమర్చారని, పెకింగ్, హనోయ్, మాస్కోలు మంతనాలకు సిద్ధం కావాలని తాము వాంఛిస్తున్నామని, అందువల్ల రాకెట్ స్థావరాలపై బాంబులు వేయడంవల్ల ఈ ప్రయోజనం నెరవేరగలదని తాము అనుకొనడం లేదని ఆయన చెప్పారు.

రాకెట్ స్థావరాలను గురించి అడిగిన మరికొన్ని ప్రశ్నలకు శ్రీ రస్క్ సమాధానమిస్తూ ఈ స్థావరాలలోని రాకెట్లు విమానాలను విధ్వంసం చేసేవని, దాదాపు 30 మైళ్ల దూరం వరకు వెళ్లగలవని తెలిపారు. వాటి వల్ల ప్రస్తుతం ఎలాంటి ముప్పు లేదని, అమెరికాకు చెందిన ఏ ఒక్కరు కూడా వాటి ఫలితంగా ప్రాణాలను కోల్పోలేదని ఆయన అన్నారు.

అయితే భావివిధానం, భావి అవసరాలపై ఆధారపడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

వియత్నామీయుల సమస్యలను శాంతియుతంగా పరిష్కరించడానికి వీలుగా మంతనాలు జరిగేట్లు చూడడమే అమెరికా ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకు ఉత్తర వియత్నాం, చైనా ప్రభుత్వాలనుంచి నిర్దిష్టమైన సమాధానం కోసం తాము ఎదురు చూస్తున్నామని ఆయన అన్నారు.

"పెకింగ్‌నుగాని, హనోయ్‌నుగాని లొంగిపొమ్మని మేము కోరడం లేదు. దక్షిణ వియత్నామీయులపై కాల్పులు జరుపుతున్న తమ ప్రజలను కాల్పులను విరమింపజేసి, వెనుకకు తీసుకొని వెళ్లి పోవలసిందిగామాత్రమే ఆ రెండు దేశాలను మేము కోరుతున్నాము." అని శ్రీ రస్క్ చెప్పారు.

హనోయ్ చుట్టు పట్ల ముఖ్యమైన సైనిక స్థావరాలు ఉన్నప్పటికీ, వాటి పైన, హనోయ్‌పైన దాడి జరిపే విషయం పోరాటం భావి స్వరూపంపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు.

ఉత్తర వియత్నాం పౌరులకు, వారికి జీవనాధారాలకు నష్టం కలుగజేయడం తమ అభిమతం కాదని ఆయన చెప్పారు.

ఉత్తర వియత్నాంపై అమెరికా విమానదాడులవల్ల చాలా ముఖ్యమైన ఫలితాలు చేకూరినవనీ, దక్షిణవియత్నాంలో గణనీయంగా ఉత్తరవియత్నాం సేనల కేంద్రీకరణ జరుగుతుండడంవల్ల అమెరికా, దక్షిణ వియత్నాం సేనలు ఇంకా క్లిష్ట స్థితికి లోనై ఉన్నాయనీ అక్కడ అప్పుడప్పుడు తీవ్ర సంఘర్షణలు సంభవిస్తున్నాయనీ ఆయన తెలిపారు.

అయితే ఇటీవల వీట్‌కాంగ్‌లకు అమితమైన నష్టం కలుగుతున్నదనీ, కమ్యూనిస్టులు ఆశించినవిధంగా, వర్షాలవల్ల అమెరికా వైమానిక శక్తికి విఘాతం కలుగలేదని ఆయన అన్నారు.

బ్రిటిష్ జూనియర్ మంత్రి శ్రీ హెరాల్డ్ డేవిస్ హనోయ్ యాత్రను గురించి అడుగగా శ్రీ డేవిస్ యాత్రవల్ల సిద్ధించేదేమిటో తమకు విజంగా తెలియదని, ఆయన తమ దగ్గర మంచి ఎలాంటి ఆదేశాన్ని పొందలేదని శ్రీ రస్క్ అన్నారు.

600 మంది గెరిల్లాల హతం

సైగాన్, జూలై 12: ఈ వారాంతంలో దక్షిణ వియత్నాంలోని కమ్యూనిస్టు స్థావరాలపై తాము బాంబులతో జరిపిన దాడిలో 600 మంది గెరిల్లాలు మరణించారని అమెరికా జెట్ విమానచోదకులు తెలియజేశారు.

సైగాన్‌కు ఉత్తరంగా 70 మైళ్లు దూరంలో అమెరికా వైమానిక దళం విమానాలు జరిపిన దాడిలో 350 మంది గెరిల్లాలు, నౌకాదళ విమానాలు జరిపిన దాడిలో 280 మంది గెరిల్లాలు హతమైనారని తెలిపింది.

ఇదిలావుండగా యెన్‌జే రాష్ట్రంలో అమెరికాకు చెందిన ఒక జెట్ విమానాన్నితమ సైనిక దళాలు కూల్చివేశాయని, మరికొన్ని విమానాలకు నష్టం కలుగజేశాయని ఉత్తర వియత్నాం నిన్న ప్రకటించింది.

సైగాన్ సైనికులపై గెరిల్లాల దాడి

సైగాన్‌కు 25 మైళ్ళ దూరంలో వీట్‌కాంగ్ గెరిల్లాలు నిన్న దక్షిణ వియత్నాం ప్రభుత్వానికి చెందిన అయిదు లారీలమీద, మూడు టాంకులమీద అకస్మికంగా దాడి జరిపి 16 మంది సైగాన్ సైనికులను హతమార్చారు. మరొక 17 మందిని గాయపరిచారు.

మెంజీస్ వైఖరిపై క్రైస్తవ ప్రచారకుల విమర్శ

సిడ్నీ, జూలై 12: ప్రధానమంత్రి సర్ రాబర్ట్ మెంజీస్ మూలంగా వియత్నాంలో యుద్ధాన్ని ఆస్ట్రేలియా ప్రజ్వలింపజేసే ప్రమాదం కలదని తాము భయపడుతున్నట్లు 15 మంది ఆస్ట్రేలియన్ క్రైస్తవ మత ప్రచారకులు నిన్న ఇక్కడ ప్రకటించారు.

వియత్నాంలో ఆస్ట్రేలియా యుద్ధానికి దిగినదని శ్రీ మెంజీస్ ఇటీవల లండన్‌లో చేసిన ప్రకటన గురించి ఆ ప్రచారకులు ప్రస్తావిస్తూ, యుద్ధాన్ని ప్రకటించడం

నాల్గవ ప్రణాళికలో రాష్ట్రంలో అభివృద్ధి పనులకు రు. 1600 కోట్లు

పబ్లిక్ ప్రైవేటు రంగాలలో ఖర్చు

కావచ్చని ముఖ్యమంత్రి సూచన

కర్నూలు, జూలై 12:

ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి కార్యక్రమాలక్రింద నాల్గవ ప్రణాళిక కాలంలో ప్రైవేటురంగం పెట్టుబడులతో సహా మొత్తం రు 1600 కోట్లు ఖర్చు చేయడం జరగవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి చెప్పారు.

విదేశీద్రవ్యం ఇబ్బంది మొదలైన పెక్కు ఆటంకా లున్నప్పటికీ శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టును శీఘ్రగతిని అమలుజరిపి పూర్తి చేయడం జరుగుతుందని కేంద్ర ఉక్కు, గనుల మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు.

మొన్నరాత్రి గిద్దలూరులో కర్నూలుజిల్లా రాజకీయ మహాసభలో మాట్లాడుతూ నాయకు లిరువురూ పైవిధంగా చెప్పారు.

పంటలకు వచ్చే తెగుళ్లు పగైరాలను నిర్మూలించేందుకు సబ్సిడీ పథకాలను త్వరలో రాష్ట్రమంతటా అమలుజరిపేందుకు ప్రతిపాదించ బడినదని ముఖ్యమంత్రి వెల్లడించారు. చతుర్థ ప్రణాళికలో వ్యవసాయాభివృద్ధికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

ప్రణాళికాబద్ధంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి విషయాన్ని ప్రస్తావించి, రాష్ట్ర చతుర్థ ప్రణాళిక మొత్తముపు రు. 775 కోట్లుగా నిర్ణయించడమైనదని, అయితే ప్రైవేటు రంగం పెట్టుబడులతోసహా నాల్గవ ప్రణాళిక కాలంలో మొత్తం రు. 1600 కోట్లు ఖర్చు చేయడం జరగవచ్చని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

మహాసభను ప్రారంభించిన కేంద్రమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ముఖ్యంగా అభివృద్ధి విషయంలో వెనుకబడివున్న రాయలసీమలో నానాటికి పెరిగిపోతున్న విద్యుచ్ఛక్తి అవసరాలను తీర్చేందుకు పీలుగా, పెక్కు ఆటంకాలున్నప్పటికి శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు అమలును శీఘ్రగతిని పూర్తిచేయడం జరుగుతుందన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షోపన్యాసమిస్తూ, యింకా ఇలా అన్నారు: "16—17 వందలకోట్ల రూపాయల ప్రణాళికలు సిద్ధంగా ఉన్నవి. వీటిని విజయవంతం చేయాలి. ఈ మహత్తర కార్యక్రమ బాధ్యతను కాంగ్రెసు కార్యకర్తలు వహించాలి. నాలుగో ప్రణాళికా కార్యక్రమాన్ని అమలు చేయగలిగితే తగుశక్తి లభించగలదు. సర్వంకు వసులు లభించగలవు."

శ్రీ రంగారెడ్డి స్వాగతోపన్యాసంలో అనేక అవసరములను చెప్పారు. ప్రతి కాంగ్రెసువాది అంతో యింతో కృషిచేయాలి. అప్పుడప్పుడు భేదాభిప్రాయాలు వస్తుంటవి. వాటిని నిమ్మరించి ఐక్యతకు, రాష్ట్రాభివృద్ధికి సర్వులు కృషిచేయాలి. కాంగ్రెసును పటిష్టం చేయాలి. బాధ్యతను గుర్తెరిగి కృషిచేయాలి. ప్రదేశ్ కాంగ్రెసుకు అన్నివిధాల బలంచేకూర్చాలి. అనుభవజ్ఞులైన శ్రీ నీలం సంజీవరెడ్డి నాయకత్వం, వారి అండదండలు మనకున్నవి. కాంగ్రెసుతప్ప, ఇతర పిపార్టీ ప్రజావిశ్వాసం చూరగొనలేదు.

ఆంధ్రప్రదేశ్ అన్ని రాష్ట్రాలకన్నా వెనుకబడింది. మంచిపనులుచేస్తుంటే అడ్డువచ్చేవారున్నారు. ఎవరేమనుకున్నా మనకృషి మనం చేద్దాం. చివరికి మన కృషి తప్పక ఫలిస్తుంది. మన ఐక్యతతో, దేశం భవిష్యత్‌లో బాగుపడగలదని ప్రపంచానికి చాటినాము.

కాంగ్రెసు సాధించిన స్వాతంత్ర్యమును పరిరక్షించుకోవాలి. కాంగ్రెసులో ఎవరో తప్పు పనిచేస్తే, వారిని బయటికి పంపవచ్చు. సంస్థకు ద్రోహం చేయకూడదు. కాంగ్రెసు సంస్థను సుస్థిరపరచాలి. పారిశ్రామిక, వ్యావసాయిక రంగాలలో చాలా అవసరములున్నవి. బుల్—డోజర్లు వగైరా సమకూర్చే విషయం అలోచనలో వున్నది. బావుల సబ్సిడీలు తప్పకుండా విశేషంగా యివ్వడం జరుగుతుంది. ఇందుకు అదనంగా కేటాయించడం కూడా జరుగుతుంది. శ్రీ సంజీవరెడ్డి కేంద్రంలో ఉండగా మనకు అన్యాయము జరుగదు. ఎప్పుడు ఏమి సహాయమైనా అందిస్తుగలరు.

ఈ రాజకీయ మహాసభలు కర్నూలు జిల్లాలో చైతన్యమును తేగలవు. శ్రద్ధవహించి యీ మహాసభకు ఏర్పాట్లు చేసినందుకు శ్రీ పీడతం రంగారెడ్డిని ముఖ్యమంత్రి అభినందించారు.

కేంద్రమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మాట్లాడుతూ, ఎక్కడున్నా తాను ఆంధ్రుడననే విషయం మరచిపోనన్నారు. శ్రీ రంగారెడ్డి శక్తిసామర్థ్యాలు తమకు తెలుసునన్నారు.

తరువాత పి. పి. పి. అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీ లుకలాపు లక్ష్మణదాసు ఉపన్యసించారు. కర్నూలుజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి తీర్మానములను ప్రతిపాదించగా సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు. శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి వందన సమర్పణ చేశారు.

విజయవాడ టెలిగ్రాఫ్ సిబ్బంది సమస్యలు

విజయవాడ, జూలై 11: టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఉద్యోగుల (మూడవతరగతి) సంఘం స్థానిక శాఖ సర్వ సభ్య సమావేశం నేడు సాయంత్రం భవ్యకడ టెలిఫోన్ ఎక్స్‌ఛేంజ్ ఆవరణలో జరిగింది. స్థానిక శాఖ అధ్యక్షుడు శ్రీ పి. వి. రాజు అధ్యక్షత వహించారు. ఆంధ్ర సర్కిల్ తపాల ఉద్యోగుల సంఘం (మూడవ తరగతి) కార్యదర్శి శ్రీ టి. జయంత్, ఆంధ్ర సర్కిల్ తపాల ఉద్యోగుల (మూడవ తరగతి) సంఘం అధ్యక్షుడు శ్రీ శ్రీపాద లక్ష్మీనరసింహం, ఆంధ్ర సర్కిల్ టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ పి. సూర్యనారాయణ, శ్రీ పి. పురుషోత్తంరాజు, శ్రీ పి. రామమూర్తి ప్రభృతులు హాజరయ్యారు. స్థానిక కార్యదర్శి శ్రీ టి. రంగయ్య స్వాగతం చెప్పారు. 1960 జూలై 15 తేదీన కేంద్ర ప్రభుత్వోద్యోగులు జరిపిన సమ్మె సంస్మరణార్థం ఈ సమావేశం జరిగింది.

శ్రీ టి. జయంత్ మాట్లాడుతూ 1960 లో జరిగిన సమ్మె చారిత్రాత్మకమయినదని అభివర్ణించారు. ఆ సమ్మె జరిగిన అయిదు రోజులలో 50 వేల మంది అరెస్టు కావడం అపూర్వమైన విషయమని ఆయన తెల్పారు. త్వరలో సంయుక్త సంప్రతింపుల సంఘాలు ఏర్పడనున్నవనీ, కావున సంఘం వ్యవహారాలలో ఇతోధిక శ్రద్ధవహించవలసిందనీ శ్రీ జయంత్ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ శ్రీపాద లక్ష్మీనరసింహంమాట్లాడుతూ 1960 ఉద్యమంలో విజయవాడ ప్రముఖ పాత్రవహించిందన్నారు. సమ్మె కాలంలో ఆర్డినెన్స్ విధించారనీ, విదేశాలలో అలా ఎక్కడా జరగలేదనీ ఆయన అన్నారు. నెహ్రూ సోషలిస్టు సిద్ధాంతాల రూపకల్పనకు బాధ్యులని అవి ఇంతవరకు అమలు జరపకపోవడం విచారమని శ్రీ నరసింహం పేర్కొన్నారు.

ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు సంఘాన్ని పటిష్టం చేయవలసిన ఆవశ్యకత గురించి సర్వశ్రీ పి. విఠల్‌మూర్తి, పి. పురుషోత్తంరాజు, పి. రామమూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

అనంతరం స్థానిక ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకొన్ని తీర్మానాలు చేశారు. సిబ్బందిపై అభియోగపత్రాలు దాఖలు చేసి, శిక్షిస్తున్నందుకు ఆందోళన వ్యక్తపరిచారు. పోవర్‌టైమ్ చేతవంలో జాప్యం జరుగుతున్నదని పేర్కొన్నారు. నిబంధనలకు అనుగుణంగా పని చేయాలని స్థానిక సమస్యల పరిష్కారం జరగవట్లయితే తీవ్రాందోళన జరపాలని నిర్ణయించారు. శ్రీ టి. రంగయ్య వందన సమర్పణ చేశారు.

పాలిథిన్ ప్లాస్టిక్
సంచులనే వాడండి
తయారు చేయువారూ
సర్వెల్ ఇండస్ట్రీస్.
గాంధీనగరం విజయవాడ-3

ఇవి చదివేరా?
విద్యాదర్శిని:-మీ పిల్లల బాగుకి పనికొచ్చే కొన్ని వందల ఉపయోగ విద్యా వివరాలు రూ.5-00
చేతిపనులు:- ధనసంపాదనకు పనికొచ్చే అనేక వందలమంచిసరుకులుచేసే సులభ మార్గాలు రూ.3-50
మంత్రశక్తి:- మీకోర్కెలు సిద్ధింపజేసే అనేక మంత్రాలు వాటి గొప్ప రహస్యాలు, సాధనమార్గాలు. రూ.3-50
జీవితరహస్యాలు: మీదాంపత్యసుఖానికి వెంటనే తెలుసుకోదగ్గ అనేక కామసూత్రాలు రూ.3-50
యువతి:-స్త్రీలను గురించి తెలుసుకోదగ్గ అనేక మంచి కుతూహల విషయాలు రూ. 3-50.
సంతానము.-అవసరం లేనపుడు గర్భం రాకుండా 60 నవీన సులభ మార్గాలు రూ.3-50
పోస్టుఖర్చులుచితం, దేశసేవ ప్రచురణలు, ఏలూరు. ఆంధ్రకు వ్రాస్తే వి.పి.పోస్టుద్వారా

ఆఫ్రోఏషియన్ సభ: కొత్త తేదీనిర్ణయానికి కృషి

న్యూఢిల్లీ, జూలై 11:

అల్జీర్స్‌లో జరిగే ఆఫ్రో ఆసియన్ రాజ్యాల అధినాయక సభకు, అనువైన కొత్త తేదీని నిర్ణయించడానికి దౌత్య స్థాయిలో ప్రయత్నాలు జరుగుతున్నాయి

ఆఫ్రో—ఆసియన్ మహాసభను మొదట నవంబర్ అయిదవ తేదీకి వాయిదా వేశారు. అయితే అదేసమయంలో ఐక్యరాజ్యసమితి సమావేశం కూడా ప్రారంభమవుతుంది. అందువల్ల అటు న్యూయార్క్‌కు, ఇటు అల్జీర్స్‌కు ఒకేసారి తగు సౌకర్యమతుగం తాము పంపలేకపోవచ్చునని పెక్కు దేశాలు భావిస్తున్నాయి.

అయితే మహాసభను మరికొంతకాలంపాటు వాయిదా వేసినట్లయితే అధినాయకసభ ఏర్పాటుకు సహాయత్నం కావడానికి అల్జీరియా ప్రభుత్వానికి మరింత వ్యవధి లభించగలదని, గతంలోకంటే ఎక్కువ దేశాలు సభకు హాజరుకావడానికి వీలువుండగలదని అభిప్రాయపడుతున్నారు.

మహాసభను మరల వాయిదా వేయాలని పెక్కుదేశాలు, ముఖ్యంగా జపాన్, సింహళం, ఫిలిప్పీన్స్, థాయ్‌లెండ్‌లు విజ్ఞప్తి చేయవచ్చునని తెలుస్తున్నది. భారత ప్రభుత్వానికిచెందిన ఉన్నతాధికారులు విదేశాలలో వున్నందువల్ల న్యూఢిల్లీ ఈ విషయమై ఇంకా ఎట్టి పరిశీలన జరపలేదు.

అయితే మహాసభను మరింత అనుకూలమైన తేదీకి వాయిదా వేయాలన్న ప్రతిపాదన వచ్చినట్లయితే భారత్ దానిని బలపరుస్తుందని అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు. ఐక్యరాజ్య సమితి సమావేశం, ఆఫ్రో—ఆసియన్ అధినాయకసభ ఒకేసారి జరగడం భారత్‌కు యిష్టంలేదు.

ఐక్యరాజ్యసమితిలో ప్రాతినిధ్యంలేని ఇండోనీషియా, చైనాలు, ఆఫ్రో—ఆసియన్ దేశాలతో పాటే ప్రపంచసంస్థను ఏర్పాటు చేయాలనుకొంటున్నాయి.

కాని ఐక్యరాజ్యసమితిని ఏవిధంగాను దుర్బలపరచడం తమకు యిష్టం లేదని ఒక అరబ్ వర్గం పేర్కొన్నది. అందువల్ల అధినాయకసభను మరింత అనుకూలమైనతేదీకి వాయిదా వేయడానికి యత్నించవలసి వుందని ఆ వర్గం సూచించింది.

పెక్కు ఆఫ్రికన్ ప్రభుత్వాలు అల్జీరియాలోని కొత్త ప్రభుత్వాన్ని గుర్తించలేదు. అందుచేత అధినాయకసభ ఎప్పుడు ఏర్పాటు అయ్యేది, ఆఫ్రికన్ సమైక్య సాధన సంస్థ వైఖరిపై ఆధారపడి వుంటుందని భావిస్తున్నారు.

ఇటీవల కయ్రోలో జరిగిన చిన్నరకం అధినాయకసభ (అరబ్ రిపబ్లిక్, పాకిస్తాన్, ఇండోనీషియా, చైనాలు పాల్గొన్నాయి) ఆఫ్రో—ఆసియన్ అధినాయకసభ కొత్త తేదీని బలపరచింది. కయ్రో సమావేశంలో పాల్గొనవలసిందిగా భారత్‌ను ఆహ్వానించలేదు.

ఆఫ్రో—ఆసియన్ రాజ్యాల అధినాయకసభ సమయంలో అనుసరించవలసిన ఎత్తుగడలను గురించి, శాశ్వత కార్యాలయాన్ని ఏర్పాటుచేసే విషయాన్ని గురించి కయ్రో సభలో చర్చించినట్లు తెలుస్తున్నది. (నాఫెన్)

—:o:—

పరపతి సౌకర్యాలు తగ్గించి అడగండి

చిన్నతరహా పారిశ్రామికులకు స్టేటుబ్యాంకు కార్యదర్శి సలహా

విజయవాడ, జూలై 11—చిన్న తరహా పరిశ్రమలకు ఇంతవరకు కాదనకుండా స్టేటు బ్యాంకు సహాయం చేసిందని అయితే యిప్పుడు డబ్బు కరువైపోతున్నందువల్ల ఈ పరిశ్రమదారులు తమ అంచనాలను వీలైనంత వరకు తగ్గించి సహాయం అపేక్షించమని స్టేటు బ్యాంకు కార్యదర్శి, కోశాధికారి శ్రీ టి. ఎల్. తల్వార్ యిక్కడ సలహా యిచ్చారు. శ్రీ శ్రీ తల్వార్ రాక సందర్భంలో విజయవాడలోని చిన్న తరహా పారిశ్రామిక వేత్తలు ఆయన గౌరవార్థం భోజన విందు ఏర్పాటు చేశారు. విందు అనంతరం జరిగిన సభలో శ్రీయుతులు పి. వి. రాఘవయ్య, ప్రకాశరావు, ఎల్. వి. ఎల్. నరసింహారావు, కె. దత్, పద్మనాభరావు మొదలగు వారు తాము తమ చిన్న పరిశ్రమల నిర్వహణలో ఎదుర్కొంటున్న యిబ్బందులను, సమస్యలను వాటి విషయమై తమకుకల సందేహాలను వివరించి స్టేటు బ్యాంకు ఇంకా ఉదారంగా పరపతి సౌకర్యం కలిగించవలసింగా విజ్ఞప్తి చేశారు.

చిన్న తరహా పరిశ్రమల వారికి బ్యాంకు పనులలో ఆలస్యం కాకుండా ఒక ప్రత్యేకసెక్షన్ ఏర్పడి ఒక సబ్ ఏజంటు, ఇద్దరు ఫీల్డ్ ఆఫీసర్లు, అదనం సిబ్బంది కూడ విజయవాడ స్టేటు బ్యాంకు(బ్రాంచ్)లో ఏర్పడిందని అవసరమైతే ఒక ప్రత్యేక కౌంటర్ కూడ వారికి ఇవ్వడానికి తమకు అభ్యంతరం లేదు అన్నారు.

స్టేటు బ్యాంకు యిచ్చే పరపతి ఎప్పుడు పారిశ్రామికవేత్తల అవసరాల మీద ఆధారపడి ఉంటుంది. కాని వారి లిక్విడిటీ మీద ఆధారపడి ఉండదు అన్నారు. భవన నిర్మాణం విషయం లోను, యంత్ర పరికరాల సమకూర్చుకునే విషయంలోను, యిచ్చే "మెడ్"లు రంగంలోను గడువుకాలం పొడిగించే విషయంలో అంత ఇబ్బంది లేదని అయితే పారిశ్రామిక వేత్తలు వీలైనంత తక్కువ గడువు నిర్ణయించుకోటమే శ్రేయస్కరమని సలహాఇచ్చారు. శ్రీ వై. నరసింహారావు వందన సమర్పణ చేశారు.

కిచ్ బాడువ ఒప్పందం

ఈ 24 25 లలో ఎ ఐ. సి. సి సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ, జూలై 11: సింధు—కచ్ సరిహద్దు సమస్యపై భారత్—పాకిస్తాన్ చేసుకున్న ఒప్పందం, కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీలోని వర్గాల సంస్థ నిర్మాణంలో సృష్టించిన సమస్యలపైన జూలై 24, 25 తేదీలలో బెంగుళూరులో జరిగే ఎ.ఐ.సి.సి. సమావేశంలో ప్రముఖంగా చర్చకు వస్తాయి.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ బెంగుళూరు సమావేశంలో చర్చకు రాగల అంశాలను గురించి మాట్లాడుతూ ప్రాయంగా తెలియ జేశారు. సంస్థ వ్యవహారాలను అధిక ప్రాధాన్యం యివ్వబడుతుందని ఆయన తెల్పారు. రాష్ట్రాలలో పార్టీ ఎన్నికల పద్ధతులు, నిర్ణయించిన లేదీలన్నీ కాంగ్రెస్ అధ్యక్షుడు రద్దూరుచేసి అధికార తీర్మానం ఆధారంగా సంస్థ వ్యవహారాలపై చర్చలు జరుగుతాయి.

అంతర్జాతీయ వ్యవహారాలపై ప్రతిపాదించే అధికార తీర్మానం ద్వారా కచ్ బాడువ ఒప్పందంపై చర్చ జరుగుతుంది. అంతర్జాతీయ వ్యవహారాల తీర్మానాన్ని ప్రధాన మంత్రి, విదేశాంగ మంత్రులలో ఎవరు ప్రతిపాదిస్తారనే విషయంలో ఇక్కడ నిర్ణయం జరుగలేదు.

ఆహార సమస్యతో ఆర్థిక పరిస్థితిపై అధికార తీర్మానం, చతుర్థ పంచవర్ష ప్రణాళిక గురించి కూడా ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. ఎ. ఐ. సి. సి. సమావేశం ప్రారంభం కావడానికి ముందు జూలై 23వ తేదీన బెంగుళూరులో జరిగే కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ఈ విషయంపై అంతిమ నిర్ణయం తీసుకుంటారు.

ఈ సమస్యలపై ప్రత్యేక తీర్మానం లేక పోయినప్పటికీ, సభ్యులు పంపిన 249 అనధికార తీర్మానాలలో ఆహార పరిస్థితి, చతుర్థ ప్రణాళిక, సింధు— కచ్ ఒప్పందంపైన ప్రధానంగా పరిశీలించవలసిందిగా పేర్కొన్నారు.

గోవా భవితవ్యం: కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు చర్చ

గోవా భవితవ్యం గురించి జూలై 13వ తేదీన ఇక్కడ సమావేశమయ్యే కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు చర్చిస్తుంది.

గోవా విలీనీకరణ సమస్యపై కాంగ్రెస్ పార్టీ వైఖరిని గురించి బెంగుళూరు ఎ. ఐ. సి. సి. సమావేశంలో సూచించాలా అన్న అంశంపై పార్లమెంటు బోర్డు ఒక నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తున్నది.

గోవా భావితవ్యాన్ని నిర్ణయించేందుకు 10 సిండ్ల పరిమితి పెట్టాలని లక్షిస్తున్న వర్గం తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించవలసిందిగా మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చేసిన విజ్ఞప్తిని, గత ఏడాది గుంటూరులో ఎ. ఐ. సి. సి. సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు అంగీకరించినట్లు తెలుస్తున్నది.

ఆ సమావేశానంతరం గోవాను మహారాష్ట్రలో విలీనం చేయవలసిందిగా మహారాష్ట్ర పి. సి. సి., శాసన సభ, గోవా శాసన సభ తీర్మానించాయి.

ఇది అంగారకగ్రహం ఊహాచిత్రం. ఇందులో మారినర్—4 ఆ గ్రహ మండలంలో ఏయే ప్రాంతాలను ఫొటోలు తీస్తుందో ఇందులో చూడవచ్చు. చిత్రంలో అమెజోనిస్ అన్నది ఆ మండలంయొక్క అడుగుభాగం. అది ఒక ఎడారి. ఇప్పుడు అక్కడ ఆకురాలు కాలం; మార్స్ సైరినం అన్నది మధ్యదేశం. పైన ఎడమవైపున ఫెటోనిస్ ఆఫోనిస్ అనే ప్రాంతాలు వున్నాయి. ఇప్పుడు అక్కడ వసంతం. ఈ ప్రాంతాలను మారినర్ ఫొటోలు తీస్తుంది. అక్కడనుంచి ఫొటోలు భూమికి చేరడానికి ఎనిమిదీన్నర గంటలు పడుతుంది.

ఎనిమిది నెలలు పయనించి

అంగారక గ్రహాన్ని చేరుతున్న అమెరికన్ మేరినర్ ఉపగ్రహం

శ్రీ రాబర్ స్టీవెన్స్

అనేక శతాబ్దాలుగా మానవునకు అంతు పట్టకుండా ఉన్న అద్భుతమైన అరుణవర్ణపు అంగారక గ్రహ రహస్యాలు అతి త్వరలో ఎన్నో వెల్లడి కానున్నాయి. ఈ గ్రహం 21 కోట్ల 50 లక్షల మైళ్ల దూరాన ఉన్నది.

అమెరికా పంపిన గ్రహాంతర వ్యోమ నౌక మేరినర్—4 జూలై 15 వ తేదీ ఉదయం 6.55 గంటలకు (భారత కాలమానం) అంగారక గ్రహావరితలానికి 5400 మైళ్ల సమీపంగా దూసుకు పోతుంది. ఆ సమయంలో ఈ వ్యోమనౌకలో అమర్చబడి ఉన్న ఒకే ఒక టెలివిజన్‌కెమెరా అంగారక గ్రహంలోని 150 మైళ్ల ప్రాంతం ఫొటోలను తీసి పంపుతుంది. ఇట్లా మేరినర్ 21 ఫొటోలు తీసి భూతల కేంద్రానికి ప్రసారం చేస్తుంది.

ఈ ఫొటోలు ఒకదాని తరువాత ఒకటి బ్రహ్మాండమైన భూతల రేడియోఎంటెనా (ఏరియల్)లకు ప్రసారం అవుతాయి. ఫోటోలను స్పష్టంగా సేకరించాలంటే ఈ 21 ఫొటోలు ఒక్కొక్కటి ప్రసారం కావటానికి ఎనిమిది గంటల పైచిలుకు కాలం పడుతుంది. పసడేనా (కాలిఫోర్నియా) లోని జెట్‌ప్రొపల్షన్ లేబరేటరీలో డార్క్ రూములో పని చేస్తున్న శాస్త్రజ్ఞులకు ఇది ఎంతో విసుగులో కూడుకొన్న పని. మొదటి ఫోటోలు చుక్కలు చుక్కలుగా ఉంటుంది. ఒక్కొక్క చుక్క ఒక సెకను పడుతుంది.

అంతా అనుకొన్నట్టు సవ్యంగా జరిగినట్లయితే ఈ ఫోటోలు చాల స్పష్టంగా వస్తాయి. భూతలం మీది టెలిస్కోపులలో తీసే ఫొటోకంటే ఇవి ఎంతోమెరుగ్గా ఉండగలవు.

ఈ ఫొటోలలో అంగారక గ్రహం లోని పర్వతాలు, లోయలు కనబడవచ్చు. అంగారక గోళంలోని కాంతి వంతమైన ప్రాంతాలు చీకటిప్రాంతాల మధ్య గల లేదాను ఈ ఫొటోలు తెలపవచ్చు. ఆ గ్రహంలో కాల్వలు ఉన్నాయనే వివాదాస్పదమైన సమస్య సైతం ఈ ఫొటోలు పరిష్కరించవచ్చు.

అయితే అంగారక లోకంలో ప్రాణికోటి ఉన్నదా లన్న విషయం ఈ ఫొటోల వల్ల తేలకపోవచ్చు. ఈ గ్రహంలో ప్రాణికోటి ఉన్నదీ లేనిదీ కనిపెట్టే వాయేజర్ నౌక నొకదాన్ని ప్రస్తుతం అమెరికాలో నిర్మిస్తున్నారు. 1970 తరువాత దీన్ని ప్రయోగించవచ్చు.

మేరినర్—4 అంగారక గ్రహాన్ని దాటి పోయేటప్పుడు అది ఇంకా అనేక ప్రయోగాలు చేస్తుంది.

అంగారక వాతావరణంలోకి ఈ నౌక రేడియో సంకేతాలను పంపుతుంది. అట్టి సంకేతాలలో వచ్చే మార్పుల వల్ల అంగారక వాతావరణ సాంద్రతను కనిపెట్టవచ్చును. భవిష్యత్తులో మనుషులు లేకుండను మనుషులతోనూ వ్యోమ నౌకలను పంపటమనేది అది అంగారక గ్రహవాతావరణం మీద దిగటమనేది ఈ విధంగా సేకరించే ఖచ్చితమైన సమాచారం మీదనే ఆధారపడి ఉంటుంది.

అంగారక గ్రహ ప్రాంతంలోని అయస్కాంత క్షేత్రం రేడియేషన్ బెల్టులను కనిపెట్టే సాధనాలు కూడా నౌకన మేరినర్‌లో ఉన్నాయి. అట్టి సమాచారం సేకరించడం ద్వారా భూగోళానికి వలెనే అంగారక గ్రహానికి కూడా ఉష్ణప్రసరణం ఉన్నదీ లేనిదీ తెలుస్తుంది.

ఈ వ్యోమ నౌక చేయవలసిన మరొక ప్రయోగం అంగారకుని దాపున ఉండే ధూళి రేణువుల సంఖ్యనూ, వాటి పరిభ్రమణ వేగాన్ని కనిపెట్టడం. భూమిపై మేరినర్—4 బరువు 575 పౌన్లు. కాని అంతరిక్షంలో ఇది భారరహిత స్థితిలో ఉంటుంది. దీని ఎత్తు 10 అడుగులు. దీని రెక్కలు (సోలార్‌పేనల్స్)తో కంసి మొత్తం దీని పొడవు 22 అడుగులు ఉంటుంది.

ఈ రెక్కలు సూర్య రశ్మిని విద్యుచ్ఛక్తిగా మారుతాయి. సౌరరేడియేషన్ ద్వారా ఈ రెక్కలపై స్వల్పపీడనోత్పత్తి జరుగుతుంది. ఇందువల్ల నౌక స్థాయిలో కొద్ది మార్పు వస్తుంది. నక్షత్రజని వాయువు బెట్‌వారియం రేషన్ విధానానికి ఈ రెక్కలు సహాయకారిగా పని చేస్తాయి. నావిగేషన్, భూతల కేంద్రానికు రేడియో ప్రసారాలు చేయటానికి అంగారక గ్రహావరితల ఫొటోలు తీయటానికి వలైన కోణంలో వ్యోమ నౌక ఉండేట్లు అది తోడ్పడతాయి.

మేరినర్ —4 ఏడుస్థర మాసాలయాత్ర 1964 నవంబరు 28 వ తేదీన ప్రారంభమైంది. తరువాత కొద్ది రోజులకు సోవియట్ శాస్త్రజ్ఞులు కూడా అంగారక గ్రహయాత్రకు జాండ్— 2 అనే వ్యోమ నౌకను ప్రయోగించింది. గత మేలో మోస్కోలో జరిగిన ఒక సమావేశంలో సోవియట్ శాస్త్రజ్ఞులు జాండ్— 2 తో రేడియో సంబంధాలు తెగిపోయి నట్లు అమెరికన్ శాస్త్రజ్ఞులు తెలిపారు.

నార్మన్ మేరినర్‌ను మొదట తక్కువ ఎత్తున, భూ ప్రదక్షిణ కక్ష్యలోకి గంటకు 18,000 మైళ్ల వేగంతో ప్రయోగించారు. భూప్రదక్షిణ కక్ష్యలో ఒక నిర్దిష్టమైన చోటునుంచి ఈ వ్యోమ నౌకను గంటకు 25,000 మైళ్ల వేగంతో అంగారకగ్రహం వైపుకు త్రిప్పారు.

అంతరిక్షంలోని వివిధ గురుత్వాకర్షణ క్షేత్రాలు— ముఖ్యంగా భూమి, సూర్యుడు తర్వాత అంగారక గ్రహానికి సంబంధించిన గురుత్వాకర్షణ క్షేత్రాలు ఈ వ్యోమ నౌక మార్గంలో వేగంలో మార్పులు తెచ్చాయి.

మేరినర్— 4 ప్రయాణం చేస్తున్న మార్గాన్ని బట్టి ఈ వ్యోమ నౌక అంగారక గ్రహానికి 1,50,000 మైళ్ల దూరంగా వెళ్లుతుందని మొదట అనుకొన్నారు. మేరినర్ యాత్ర 35 కోట్ల మైళ్ల అయినప్పటికీ ఇంత దూరంగా వెళ్లటమనేది గొప్పవిజయమే అనుకొన్నారు.

అయితే అంత దూరంలో ఆ గ్రహాన్ని దాటేటప్పుడు శాస్త్రజ్ఞులు అశించిన సమాచారాన్ని ఈ వ్యోమ నౌక సేకరించడమనేది సాధ్యం కాకపోవచ్చు.

మేరినర్ భూమికి 1,25,000 మైళ్ల దూరంగా ఉండగా భూతల కేంద్రం నుంచి ఒక సంకేతాన్ని పంపారు. మార్గాన్ని సవరించే రాకెట్ ఒకదాన్ని ప్రేల్చడం ద్వారా మేరినర్ వ్యోమనౌక దారి మార్చటం జరిగింది. అది అంగారక గ్రహానికి 5400 మైళ్ల దూరంగా వెళ్లేట్లు చేశారు.

మేరినర్ అంగారక గ్రహం దాపుకు వెళ్లే సమయానికి అంగారక భూ గ్రహం మధ్య దూరం 13 కోట్ల 40 లక్షల మైళ్లు ఉంటుంది. ఈ రెండిటి మధ్య విజయవంతమైన రేడియో సమాచార ప్రసారం ద్వారా, సుదూర వార్తా ప్రసారాల విషయంలో కొత్త రికార్డు స్థాపించటం జరుగుతుంది.

మేరినర్ వ్యోమ నౌక అంగారక గ్రహం మీద పడకుండా చేయటానికి గట్టి జాగ్రత్తలు తీసుకోవటం జరిగింది. మేరినర్—4ను శుద్ధి (స్టెరిలైజ్) చేయలేదు. నిజంగానే ఇది అంగారక గ్రహం మీద పడినట్లయితే భూమికి సంబంధించిన సూక్ష్మ జీవులు ఆ గ్రహానికి కూడా చేరే అవకాశం ఉన్నది. ఇది శాస్త్రీయంగా గొప్ప ప్రమాదం అవుతుంది. అంగారక గ్రహం మీద ప్రాణికోటి మొదటనే ఉన్నదీ లేనిదీ కనిపెట్టడం సాధ్యం కాకపోవచ్చు.

నార్మన్ మేరినర్ అనుకొన్న పనులన్నీ చేసినట్లయితే, మానవ పరిశోధన చరిత్రలో 1965 జూలై 15 వ తేదీ గొప్ప మైలురాయి కాగలదు.

ఆరుగురు బందిపోటు దొంగల అరెస్టు

జబ్బార్, జూలై 11: బందిపోటు దొంగలనే అనుమానంపై ఆరుగురిని స్థానిక పోలీసులు పిటీషులు అరెస్టు చేశారు. వారి వెంట రెండు ఇద్దరు స్త్రీలను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

నిర్బంధితుల వద్ద రెండు నాటు తుపాకులు, 25 తూటాలను తరువాత పెద్ద మొత్తంలో పోలీసులు స్వాధీనపరుచుకున్నారు.

విదేశబుణాలు

భారత్ మారటోరియం కోరే సూచన

లండన్, జూలై 11: భారత ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి సెప్టెంబర్‌లో జుక్కడ బ్రిటిష్ ప్రభుత్వ అధికారులను కలిసికొన్నప్పుడు, భారతదేశానికి విదేశాలు ఇచ్చిన బుణాలపై మారటోరియం గురించి చర్చించవచ్చునని "ఫైనాన్షియల్ టైమ్స్" పత్రిక విషయాల విశేషజ్ఞ సూచించారు.

ఈ విశేషజ్ఞ కథనం ఇది: ప్రస్తుతం విదేశీ మారక ద్రవ్యం పరిస్థితి చాలా తీవ్రంగా ఉంది. వచ్చే సంవత్సరారంభంలో సమావేశం కానున్న భారత బుణదాతల బృందం ముందుగా ఈ సమస్యనే పరిశీలించవచ్చు.

ఈ విషయం లండన్‌లోనే కాక, వచ్చే ఏడు వాషింగ్టన్‌లో జరుగనున్న ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి సమావేశాలలో కూడ చర్చకురావచ్చు.

రూపాయి విలువను తగ్గించేందుకు శ్రీ కృష్ణమాచారి విముఖంగా ఉండడం దృష్ట్యా అంతర్జాతీయ ద్రవ్య నిధి సమకూర్చిన ఇరవై కోట్ల పౌనుం అవాంతర పరపతినుంచి భారత దేశం పెద్ద మొత్తాలను తీసుకోవచ్చు.

సెప్టెంబరులో లండన్‌లో జరుగనున్న చర్చల సందర్భంగా పట్టేలేని బ్రిటిష్ బుణాల పథకాన్ని గూర్చి మరి కొంత సమాచారాన్ని భారత దేశం కోరవచ్చు. పాకిస్తాన్‌కువలెనే ఉత్తరోత్తర భారత దేశానికి కూడా పట్టేలేని ఈ బుణాలు మంజూరయ్యే అవకాశం బాగా కనిపిస్తోంది.

ఈ పథకం వెనుకనుంచీ అమలులోనికి వచ్చే విధంగా రూపొందకపోయినా రానున్న కొన్ని సంవత్సరాలలో భారతదేశం చెల్లించవలసిన కొన్ని పట్టేలను మాఫీ చేసికొనేందుకు ఇది ఇది వర్తించవచ్చు.

—:o:—

కృష్ణా జిల్లాలో బాలికలకు కొత్తగా ఏడు హైస్కూళ్లు

(స్వకీయ విశేషం)

బందరు, జూలై 11—కృష్ణా జిల్లాలో బాలికలకుగాను ప్రత్యేకంగా ఏడు హైస్కూళ్లు ప్రారంభించాలని, వాటిని పటమట, మైలవరం, పెడన, కైకలూరు, పెదముద్దాలి, పామర్రు, గన్నవరం గ్రామాలలో చెయ్యాలనీ, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పీస్నపనేని కోటేశ్వరరావు, విద్యాశాఖ డైరెక్టరు (ఆంధ్రప్రదేశ్)కు పంపిన ప్రతిపాదనలను, స్థాయీ సంఘం ఆమోదించింది.

విజయవాడ తాలూకా పెనమకూరు గ్రామంలో వెనుకబడినకులాలకు చెందిన బాలికలకుప్రభుత్వ హాస్టల్ ఏర్పాటుకు రాష్ట్రసంక్షేమ శాఖ డైరెక్టరుకు సిఫారసుచేస్తూ స్థాయీ సంఘం తీర్మానించింది.

ఆనసాగరంనుండి వెంకటాపురం, కొల్లికుళ్ల మీదుగా పెను గ్రంచిపోలుకు కొత్తగా గ్రామ పథకం క్రింద రు. 1,50,000 లతో రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ, ఇందుకు గాను 75 శాతం, గ్రాంటు కూడా యిప్పించమని ప్రభుత్వాన్ని కోరుతూ స్థాయీ సంఘం తీర్మానం చేసింది.

కలెక్టరు శ్రీ అంజద్ అలీఖాన్ అధ్యక్షతను ఇటీవల ఈ సమావేశాలు జరిగాయి. (స్వ. వి.)

ఐ. ఎల్. టి. డి. కంపెనీ కార్మిక సంఘం తొమ్మిదవ వార్షిక మహాసభ ఈనెల 18, 19 తేదీలలో గుంటూరులో జరుగుతుంది.

సమగ్ర సమన్వయత
సత్వర షేవింగు
ఎంతో పరిశుభ్రము...ఎంతో పొదుపు!
PALMOLIVE SHAVE STICK
PALMOLIVE Regular
పామోలివ్ షేవ్ స్టిక్ - పామోలివ్ షేవ్ స్టిక్ ఎంతో తక్కువ ధరలో లభించును. దానితో గడ్డము బిరుసు కాకుండా ఉంచే నురుగు సమృద్ధిగా వచ్చును. ఒక స్టిక్‌తో మీరు మృదువుగా వుంటేలా త్వరితముగా చాలా వారములు గడ్డము చేసుకోగలరు!
పామోలివ్ షేవింగ్ బ్రష్ - పామోలివ్ షేవింగ్ బ్రష్ - స్టాండర్డ్ లేక లిక్స్ కుచ్చులో ..సెలగను బాగుగా పట్టేటి బ్రష్!
అపారమైన మంచి నురుగు... వ్యయము స్వల్పము...



న్యూ కోరక్ (కోరక్) అహమదాబాద్. న్యూ కోరక్, నడియాడ్. స్టాండర్డ్, బొంబాయి స్టాండర్డ్ (న్యూ చైనా), బొంబాయి. స్టాండర్డ్ టేవన్, సాన్సూన్ బొంబాయి. సాన్సూన్ (న్యూ యూనియన్) బొంబాయి. సూరత్ కాటన్, సూరత్. మఫత్‌లాల్ మైన్, నవసారి
LPE-A(yers M. 2135



మారినర్-4 ను అంగారక గ్రహాందగ్గరకు పంపేముందు సాంకేతిక నిపుణులు దాని పిర్దం చేస్తున్నారు. ఇందులోనే విద్యుదుత్పాదక యంత్రాలు వున్నాయి. మధ్యను టెలివిజన్ కెమెరా వుంది. దానికి ఎదురుగా భూమిలో మారినర్‌కు సంబంధాన్ని నిల్పి వుంచే పరికరాలు వున్నాయి. ఇదే విధంగా ఇందులో వాతావరణ స్థితులను పరిశోధించే పరికరాలు కూడా వున్నాయి.



ఆఫ్ఘన్ స్నో
అందమునకు సాధనములు
ఇ. ఎస్. పటన్‌వాలా. బొంబాయి - 17.

Printed and Published for NageswaraRao Estates (Private) Ltd. by Radha Krishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone; Vijayawada; 2667 & 2660.